ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 21, మార్చి 2026 16 పేజీలు





2వ పేజీలో...

# భట్టి బడ్జెట్‌పై.. భిన్న స్వరాలు!

**జిల్లాకు సంబంధించిన పథకాలకు నిధుల కేటాయింపులు లేవని ప్రతిపక్షాలు విమర్శలు**

**అభివృద్ధి, సంక్షేమానికే పెద్దపీట వేశామంటున్న జిల్లా మంత్రులు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :**
రాష్ట్ర అధ్యక్ష శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై భిన్న స్వరాలు ఇనిపిస్తున్నాయి .రాష్ట్రస్థాయి పథకాలకు సంబంధించి కేటాయింపులు తప్ప జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పథకాలకు ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం పట్ల ఉమ్మడి జిల్లా ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని 10 లక్షల ఎకరాలకు సాగునీరు ,మూడు జిల్లాల ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథకానికి ఈ ఏడాది బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం వలన ఆ ప్రాజెక్టు పనులు ఏడాది కూడా పూర్తవుతుందో లేదోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా



**ముగిసిన రంజాన్ ఉపవాస దీక్షలు...**

**ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్‌లు...**

**విద్యుత్ వెలుగుల్లో మసీదులు...**

# నేడే రంజాన్

**కొత్తగూడెం, ప్రభాతవార్త**
ఆనంద సమయాలు చాలా ఉంటాయి మనిషి జీవితంలో... వాటిలో పండుగలు ప్రధానమైనవి. ఇవి అనాదిగా చలామణిలో ఉన్నవే. అయితే ముస్లింలు జరుపుకునే పండుగలు రెండు. ఒకటి ఈదుల్ ఫిత్ర్, ఈదుల్ అజహా... ఈదుల్ ఫిత్ర్ పండుగకు రమజాన్ నెలతో సంబంధం ఉండటంతో అదే పేరుతో రమజాన్ పండుగగా ప్రసిద్ధి గాంచింది. నిజానికి రమజాన్ అనేది సంవత్సరంలోని 12 నెలల్లో, తొమ్మిదో నెల పేరు. నెల మొత్తం ఉపవాసాలు పాటిస్తూ ఖురాన్ పటిస్తూ, ధర్మబద్ధంగా జీవితాన్ని గడుపుతూ, దానధర్మాలు చేస్తూ,

2వ పేజీలో...



16వ పేజీలో...

# సత్తుపల్లిలో నకిలీ వరి విత్తనాలు.. కలకలం

**వెంకటరమణ సీడ్స్ షాప్ ముందు రైతులు ధర్నా....**

సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త

**400 ఎకరాల్లో నష్టపోయిన రైతులు**



# భద్రాచలంలో.. పెను విషాదం

## సెల్ఫీ సరదా.. ప్రాణాలు తీసిన ప్రవాహం

**గోదావరిలో ఐదుగురు బీటెక్ విద్యార్థుల గల్లంతు**

- ముగ్గురి మృతదేహాలు లభ్యం
- మరో ఇద్దరికి కోసం గాలింపు
- కుటుంబాల్లో ఆవేదన వెల్లువ
- పూజలు చేసి.. తిరిగిరాని లోకానికి
- ఉగాది సెలవులు.. శాశ్వత వేదనగా మారిన రోజు
- లోతు అంచనా తప్పిదమే కారణమా?





**భద్రాచలం ప్రభాతవార్త**
భద్రాచలం పట్టణంలో ఉగాది పండుగ సందడి విషాదంగా మారింది. స్నేహితులతో సరదాగా గడపడానికి వచ్చిన బీటెక్ విద్యార్థుల గుంపు, గోదావరిలో స్నానం చేస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఆనందంగా ప్రారంభమైన రోజు, క్షణాల్లోనే కన్నీటి కథగా మారింది.

**సెల్ఫీ సరదా.. ప్రాణాలు తీసిన ప్రవాహం**
గోదావరి నది ఒడ్డున ఫోటోలు తీసుకుంటూ ఉన్న యువకులు అకస్మాత్తుగా ప్రవాహంలో చిక్కుకున్నారు. ఏడుగురిలో ఇద్దరు ఈత తెలిసి బయటపడగా, ఐదుగురు నీటిలో మునిగిపోయారు. కళ్లముందే స్నేహితులు మునిగిపోవడం చూసిన యువకుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

2వ పేజీలో...

# భద్రాచలంలో పెను విషాదం

## మొదటి పేజీ తరువాయి..

ముగ్గురి మృతదేహాలు లభ్యం.. ఇంకా ఇద్దరి కోసం గాలింపు

పోలీసులు, గజఈతగాళ్లు, ప్రత్యేక రిస్క్యూ బృందాలు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. సాయంత్రానికి ముగ్గురి మృతదేహాలు లభ్యమవ్వగా, మరో ఇద్దరి కోసం తీవ్రంగా శోధన కొనసాగుతోంది. ఈ ఘటనతో భద్రాచలం పట్టణం మొత్తం విషాదంలో మునిగిపోయింది.

**పూజలు చేసి.. తిరిగిరాని లోకానికి**

ఈ యువకులు ఉదయం దేవాలయ దర్శనం చేసి, సంప్రదాయ పూజలు నిర్వహించి వచ్చారు. కానీ అదే రోజు ఇలాంటి విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చదువులో ముందున్న యువకులు ఒక్కసారిగా మాయమవ్వడం అందరినీ కలిచివేసింది.

**లోతు అంచనా తప్పిదమే కారణమా?**

ఇటీవల ఇసుక తవ్వకాల కారణంగా నది లోతు మారిందని స్థానికులు చెబుతున్నారు. సరైన అవగాహన లేకుండా నీటిలోకి దిగడం, సెల్ఫీలపై మక్కువ ఈ ప్రమాదానికి దారితీసినట్టు తెలుస్తోంది. ఈ ఘటన నదీ తీరాల్లో భద్రతా చర్యల అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది. ఈ ఘటన కేవలం ప్రమాదం మాత్రమే కాదు.. ఎన్నో కుటుంబాల కలలు క్షణాల్లో కూలిపోయిన విషాద గాథ. నవ్వుతూ వెళ్లిన పిల్లలు, నిశ్శబ్దంగా మారిన ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. గోదావరి అలలు మింగేసింది కేవలం ఐదుగురు యువకులనే కాదు.. వారి కుటుంబాల ఆశలను కూడా.

# నేడే రంజాన్...

## మొదటి పేజీ తరువాయి..

జాగారాలు చేసుకుంటూ సాగే ఉపవాస దీక్ష షవ్వాలు నెలవంక దర్శనమిచ్చిన తర్వాత చేసే నమాజ్ తో ముగిస్తుంది. ఖిఉపవాసాలన్నీ పూర్తి చేసి విరమిస్తారు ఆరోజు వారికి పండుగరోజు ఈదుల్ ఫిత్ర్ అవుతుంది. అన్నారు ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లం. ఈద్ పండుగ అంటే కరుణామయుడైన అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలియజేయడం. ఆయన ప్రసాదించిన వరాలను గుర్తించి, ఆయన అనుగ్రహాల్ని తలుచుకొని విశ్వాసాన్ని స్థిరపరచుకోవటం ఇంకా ధర్మాన్ని బలపరచటం. పండుగ రోజున నిరుపేదలకు ఖిఫిత్రాఖి దానం చెల్లించి పేదల్లో సంతోషాన్ని నింపటం విశ్వాసుల కర్తవ్యం. ఈద్ అనేది అల్లాహ్ తరపున బహుమతులను అందుకునే రోజు.

**పండుగ రోజు నియమాలు**

పండుగ రోజు వేకువ జామనే నిద్రలేచి, కాల కృత్యాలు తీర్చుకొని, తలంటు స్నానం చేసి తప్పకుండా ఫజ్ర్ నమాజ్ చదవాలి. ఉన్న వాటిలో మంచి దుస్తులు ధరించాలి. ఈద్గాకు వెళ్లే ముందు ఫిత్రా దానం చేయాలి. ఈదుగాకు వెళ్లే ముందు బేసి సంఖ్యలో ఖర్జూరాలు తినాలి. పండుగ నమాజును విశాలమైన ప్రదేశంలో ఈద్గాలో చేయడం మంచిది. ఈద్గాకు వెళ్లే దారిలో గట్టిగా తక్బీర్లు చదవాలి. "అల్లాహ్ అక్బర్, అల్లాహు అక్బర్, లాయిలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, వాలిల్లాహిల్ హందు. ఖి ఈద్గాకు ఒకదారి ద్వారా వెళ్లి, తిరిగి మరో దారి ద్వారా రావాలి. పండుగ రోజు తినటం, ఆనందించటం, అనుమతించబడింది. కానీ హద్దులు దాటకూడదు.

**ఈద్ నమాజ్ ఎలా చేయాలి**

అందరూ ఈద్గాకు చేరుకున్న తర్వాత వరుస క్రమంలో బారులు తీరి నిలబడతారు. ఇమామ్ అగ్రభాగంలో నిలబడి ఆరు లేక 12 అదనపు తక్బీర్ల తో రెండు రకాతుల నమాజ్ చేయిస్తాడు. ప్రారంభంలో రెండు రకాతుల ఈద్ నమాజ్ సంకల్పం చేసుకున్న తర్వాత, మొదటి రకాతు నమాజ్ ప్రారంభంలో తక్బీర్ చెప్పాలి. తర్వాత ఇంకా 6 లేదా ఏడు తబీర్లు చెప్పాలి. హజ్రత్ ఆయేషా (ర) ఆధారంగా, ఈదుల్ ఫిత్ర్ , ఈదుల్ అజహ్ నమాజులో మొదటి రకాతుల్లో ఏడు తక్బిర్లు, రెండో రకాతులో ఐదు తక్బీర్లు ఉంటాయి. రుకూ తక్బీర్లు తప్ప. తర్వాత సూరే ఫాతిహ్ చదవాలి అదే రకాతులో సూరే ఖాఫ్ లేదా సూరే అలా చదవాలి. రెండో రకాతుకు నిలబడ్డప్పుడు అల్లాహు అక్బర్ చెప్పి పూర్తిగా నిలబడ్డ తర్వాత ఐదు తక్బీర్లు చెప్పాలి. తర్వాత సూరే ఫాతిహ్ చదివి తర్వాత సూరే ఖమర్ లేదా అల్ గాషియహ్ ప్రవక్త (స) చదివే వారిని అన్నారు .ఇలా నమాజులోనే అన్ని సందర్భాల్లో వెనుక బారులు తీరిన భక్తులంతా ఇమామ్ ను అనుసరిస్తారు. తరువాత ఇమాం మెంబర్ (వేదిక) ఎక్కి ఖురాన్, హదీస్ వెలుగులో ప్రస్తుత పరిస్థితులను అన్వయిస్తూ సమాజానికి మార్గదర్శకం చేస్తాడు. చివరిగా దువా చేసి ఒకరినొకరు ఆలింగనాలు చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుంటారు.

**తఖబలల్లాహు మిన్న వమిన్కుం**

(అల్లాహ్ మా నుంచి మరియు మీ నుండి మన మంచి పనులు స్వీకరించు గాక). ముస్లిం సోదరులందరూ తమ అపరాధాలు మన్నించమని, సన్మార్గంలో నడపమని, సమస్త మానవాళి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, వ్యాధులు, కరువు కాటకాలనుండి, దారిద్రం నుండి తమను తమ దేశాన్ని యావత్ భూ ప్రపంచాన్ని రక్షి ంచమని విశ్వ మానవాళినంతటిని కాపాడమని కడుదీనంగా అల్లాహ్ ను వేడుకుంటారు. ఈ విధంగా ఈదుల్ ఫిత్ర్ పండుగ సమాజంలో ఒక చక్కని ప్రేమ పూరితమైన సామరస్య కుసుమాలను వికసింప చేస్తుంది. దైవభక్తిని, దైవభీతిని, బాధ్యతా భావాన్ని, జవాబుదారీతనాన్ని ఇంకా అనేక సుగుణాలను జనింప చేస్తుంది.

# బట్టి బడ్జెట్‌పై భిన్న స్వరాలు ...!

## మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పెండింగ్లో ఉన్న చిన్న సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణానికి నిధుల కేటాయింపులు లేవు. కాగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అమలు చేసే పలు పథకాలకు నిధుల కేటాయింపు బాగుందని అధికార పార్టీకి చెందిన మంత్రులు ,ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయింపు బాగుందని, సంక్షేమ అభివృద్ధి పథకాలకు నిధులను కేటాయించడం సంతృప్తిగా ఉందని అధికార పార్టీ నాయకులు పేర్కొంటుండగా ప్రతిపక్ష పార్టీల నాయకులు మాత్రం పెదవిరుస్తున్నారు .పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులకు నిధులకు కేటాయింపు లేదని మండిపడుతున్నారు. జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా ఆశించిన స్థాయిలో నిధుల కేటాయింపులు లేకపోవడం గమనార్హం అంటున్నారు.

**బీసీ సంక్షేమం పట్టని ప్రభుత్వం : ఎంపీ వద్దిరాజు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా విస్మరించిందని, బీసీలకు మరోసారి మోసం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 3,24,234 కోట్ల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టి జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు 5!!నిధులు కూడా కేటాయించకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. సమగ్ర సర్వే సందర్భంగా బీసీల జనాభాను 40లక్షలకు పైగా తగ్గించి చూపడమే కాక, ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్ల చొప్పున కేటాయిస్తామన్న హామీని కాంగ్రెస్ సర్కార్ నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆయన మ ం డి ప డ్డా ర ు . మ ం త్రి మ ం డ లి లో యాదవ, మున్నూరుకాపు, రజక, లంబాడీలకు స్థానం కల్పించకుండా, కార్పోరేషన్ ఛైర్మన్ల నియమాకాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నికల సమయంలో యువత ఓట్ల కోసం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి నెరవేర్చకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం, బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనకపోవడం విచారకరమన్నారు. మంత్రివర్గంలోకి వెంటనే ముగ్గురు బీసీలను తీసుకోవాలని, 42!!రిజర్వేషన్ల అమలునకు పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి పెంచాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

**అంకెలు ఘనం అమలు శూన్యంసిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెలు ఘనంగా 3 కోట్ల 24 లక్షల రూపాయల బారీ గణాంకాలతో వున్నది. అసలు పథకాల అమలు కు కేటాయింపులు మాత్రం ఊసు లేకుండా వున్నది. 6 లక్షల కోట్ల రాష్ట్ర అప్పు బారంతో రాష్ట్ర ప్రభుత్వం కునారిల్లుతూ.. మాటలు మాత్రం అర చేతిలో వైకుంఠం చుయించి నట్లుగా చేస్తున్నది. రైతు రుణ మాఫీ, రైతు బంధు, సంక్షేమం గురించి గొప్పగా చెప్పి కేటాయింపులు వ్యవసాయ రంగానికి కేవలం 32000 కోట్లు అంటే కేవలం 10 శాతం మాత్రమే కేటాయించారు. అంటే వ్యవసాయ పథకాల అమలు ఎలా వుంటుందోఅర్థమవతోంది. అలానే అధికారానికి రాక ముందు విద్యకు 15 శాతం కేటాయిస్తానని చెప్పిన వారు 8 శాతం మాత్రమే కేటాయించారు.

**కేటాయింపులు సరే ఖర్చు పైనే సంశయం : సిపిఐ నేత బాగం**

ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో భారీ గణాంకాలు నమోదయ్యాయి కానీకేటాయింపుల వారీగా ఖర్చులపైనే సంశయం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు అప్పులతో కుంగిపోతున్న రాష్ట్రంలో ఈ బడ్జెట్లో కేటాయించిన విధంగా అమలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేవలం పది శాతం మాత్రమే అంటే రూ.32వేల కోట్లు మాత్రమే కేటాయించారని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. అధికారంలోకి రాక ముందు చెప్పిన విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరగలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన కేటాయింపులు కూడా అరకొరగానే ఉన్నాయన్నారు. పాత బిల్లుల చెల్లింపుకే కేటాయింపులు సరిపోతాయన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు తులం బంగారం విషయాన్ని పట్టించుకోలేదన్నారు. రుణమాఫీ, రైతు బంధు, సంక్షేమం గురించి గొప్పగా చెప్పినప్పటికీ కేటాయింపు ఆ స్థాయిలో లేదని ఆయన అన్నారు. పింఛన్ పెంపుకు సంబంధించి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా నాలుగు వేలకు పెంచేందుకు ఈ బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. విద్య, వైద్యానికి కేటాయింపులు సరైన రీతిలో లేవని ఏడాది కాలంగా ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీకి సంబంధించి కేటాయింపులు లేవని హేమంతరావు తెలిపారు. బడ్జెట్పై ఎన్నో అంచనాలతో ఉన్న రాష్ట్ర ప్రజలకు భట్టి బడ్జెట్ సంతృప్తిని ఇవ్వలేకపోయిందన్నారు. ప్రధానమైన వ్యవసాయం, విద్య, వైద్యం కేటాయింపులు ఆశించిన స్థాయిలో లేవని సంక్షేమం, అభివృద్ధి కూడా ఈ కేటాయింపుల ప్రకారం ఆశించిన స్థాయిలో జరగదని ఆయన తెలిపారు. మొత్తంగా అంకెలు గనం అమలు శూన్యమన్న రీతిలో బడ్జెట్ వుంది.

**నిరాశాజనక బడ్జెట్ : సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

రాష్ట్రవ్యాప్త కేటాయింపుల్లో భాగంగా ఖమ్మం జిల్లాకు దక్కే వాటా తప్ప ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేకపోవటంపై మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాకు చెందిన వారు కావడం, కేబినెట్లో మరో ఇద్దరు మంత్రులు కూడా ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన జిల్లా ప్రజానీకాన్ని ఈ బడ్జెట్ పూర్తి నైరాశ్యంలో ముంచిందని నున్నా పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతున్నామని ఈ ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో సంక్షేమం, అభివృద్ధికి ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదని, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని, ప్రజల ఆశలను నిరాశపరిచేలా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు.!! తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, బడ్జెట్‌లో సరైన ప్రణాళిక లేదని, భారీ అప్పులపై స్పష్టత లేదని, ఇవి ప్రజలపై భారాన్ని పెంచుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.!!బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని, ముఖ్యంగా వ్యవసాయం, సంక్షేమ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని, ఇది ప్రగతికి ప్రతిబంధకంగా మారుతుందని అభిప్రాయపడింది. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడుతున్నామని చెబుతున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో మార్పులు లేవని, 2026 27 బడ్జెట్ అంకెలకు మాత్రమే పరిమితమైందని విమర్శించారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు, వాస్తవిక అవసరాలకు ఈ బడ్జెట్ ఏమాత్రం అద్దం పట్టడం లేదని, బడ్జెట్ పద్దులు ప్రజలను మోసం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి రూ.196 కోట్లు ప్రతిపాదించారని పేర్కొన్నారు. రవాణా, నీటిపారుదల, సంక్షేమ పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా నిధులు కేటాయించినట్లు మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బడ్జెట్లో నీటిపారుదల రంగానికి రూ.24వేల కోట్లు కేటాయించినా సీతారామ ప్రాజెక్టుపై ప్రత్యేక ఊసు లేకపోవటంతో ఈ ఏడాది ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే స్థితి లేదని తెలిపారు. మున్నేరుపై ఆర్సీసీ వాల్ నిర్మాణానికి గత బడ్జెట్లలో రూ.690 కోట్లు కేటాయించారు. అందులో రూ.200 కోట్లకు పైగా ఖర్చు చేసి కొంత మొత్తం పనులు పూర్తి చేశారు. ఈ వర్షాకాలం నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రులు చెబుతున్నా దానికి ప్రత్యేక కేటాయింపులు అంటూ ఏమీ లేకపోవడంతో గోడ నిర్మాణం పూర్తవటంపై సందేహాలు నెలకొన్నాయన్నారు. కాంట్రాక్టర్ కూడా బిల్లులు సకాలంలో అందడం లేదని పనులు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. గత బడ్జెట్లో ఖమ్మం బైపాస్ రోడ్ లో మరో వంతెన నిర్మాణానికి రూ. 26 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని ఇప్పటికీ ఆ బ్రిడ్జి నిర్మాణ ఊసులేదని పేర్కొన్నారు. దీన్నిబట్టి బడ్జెట్లో నిధులు కేటాయించటం... కేటాయించకపోవడం వృత్తి అంకెల గారడీ తప్ప మరొకటి కాదని విమర్శించారు.

**కాంగ్రెస్ దిగిరావాలి.. హామీలు నెరవేర్చాలి ఎమ్మెల్సీ ,బి ఆర్ ఎస్ తాతా మధు**

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలను దగా చేస్తోందని ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని ఆరు గ్యారంటీలపై "అధికారంలోకి రాగానే రైతులకు రూ. 15,000 ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, నేడు రైతులను నట్టేట ముంచి ంది. 27 నెలల బకాయిలను వెంటనే చెల్లించాలి" అని డిమాండ్ చేశారు. "మహాలక్ష్మి ్మ పథకం కింద నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి, మహిళల ఓట్లను దండు కుని ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. తులం బంగారం హామీ ఏమైంది?" అని ప్రశ్నించారు. "ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బ తీశారు. వారికి నెలకు రూ. 12,000 భృతి ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలి" అని తాతా మధుసూదన్ పట్టుబట్టారు.

## సేవలో సుధీరుడు..కి యువ పురస్కారం...

కొణిజర్ల మార్చి 20 ప్రభాత వార్త :

సమాజం నాకేం ఇచ్చింది కాదు. నా సమాజానికి నేనేం చెయ్యాలనే తపన, పట్టుదల కార్యాదీక్షతో ఫ్రెండ్స్ యూత్ పల్లిపాడు ఆధ్వర్యంలో లక్షల మంది విద్యార్థులకు, మోటివేషనల్ కౌన్సిలింగ్ తరగతులు అందించి, మెరుగైన బాటలు వేసుకోవడంలో ముందుకు నడిపించడమే కాకుండా.. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవలో సుధీరుడిగా..మెరుగైన సమాజానికి తన వంతు అనితరకృషి చేస్తున్నదెవరో కాదు అతనే మన



ఫ్రెండ్స్ యూత్ పల్లిపాడు.. అధ్యక్షులు తాటిపల్లి సుధీర్..కి మండల పరిధిలో వందనం రోడ్ లో శ్రేయాస్ మీడియా,దొడ్డా ఫౌండేషన్,ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల్లో భాగంగా ఖమ్మం యువ నాయకత్వ పురస్కారాన్ని.. గురువారం నాడు ప్రముఖ సింగర్ సునీత, ధనుంజయ్ చేతుల మీదుగా తాటిపల్లి సుధీర్ కి ప్రధానం జరిగింది. ఈ అవార్డ్ తన ట్రైనింగ్ ద్వారా యువతలో తీసుకొస్తున్న మార్పులకు, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నందుకు, స్టేజ్ ఫియర్ ట్రైనింగ్ ద్వారా అనేక మందిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి వివిధ రంగాల వారిని, ట్రైనింగ్ ప్రోగ్రాం ద్వారా వారిలో దాగి ఉన్న భయాన్ని పోగొట్టి అందరి ముందు స్టేజ్ మీద మైక్ లో మాట్లాడేలా తీర్చిదిద్దుతున్నందుకు, తాను చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డ్ అందించడం జరిగింది... ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ సమాజం మనకేం ఇచింది అన్న భావనలో కాకుండా కాదు.. అదే సమాజానికి నేనేం ఇవ్వాలి, మెరుగైన సమాజానికి నా వంతు కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ ఉగాది పురస్కారం కి నన్ను ఎంపిక చేసిన శ్రేయాస్ మీడియా శ్రీనివాస్ కి, దొడ్డా ఫౌండేషన్ రవి కి, బండి నాగేశ్వరరావు కి, తనకి ఇలాంటి అవార్డ్స్ రావడానికి వెన్ను దన్ను గా నిలిచిన ఫ్రెండ్స్ యూత్ మెంబెర్స్ కి స్నేహితులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వైరాలో రూ.25 లక్షల ప్రభుత్వ భూమి కబ్జా

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

### మున్సిపల్ అధికారుల అక్రమాలకు నిదర్శనం

వైరా టౌన్ మార్చి 20 (ప్రభాతవార్త)

వైరా పట్టణ నడిబొడ్డున సుమారు రూ.25 లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. వైరాలోని మండల వ్యవసాయ కార్యాలయం పక్కనే ఉన్న సుమారు 60 గజాల ప్రభుత్వ భూమిని మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేసే ఓ స్పెషల్ డ్రైవ్ కార్మికుడు ఆక్రమించడం విశేషం. అంతే కాదండోయ్.. సదరు స్పెషల్ డ్రైవ్ కార్మికుడు ఆక్రమించిన స్థలానికి ఇల్లు లేకుండానే మున్సిపాలిటీ అధికారులు ఇంటి నెంబర్‌ను కేటాయించటం విస్మయానికి గురిచేస్తుంది. ప్రభుత్వ స్థలం ఆక్రమణతోపాటు ఇంటి నెంబర్ కేటాయింపు వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వైరాలోని మండల వ్యవసాయ కార్యాలయం పక్కనే సుమారు 60 గజాల ప్రభుత్వ భూమి ఉంది.ఈ భూమిపై వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ కార్మికుడిగా పనిచేస్తున్న అంబడిపూడి శ్రీకాంత్ కన్నుపడింది. ఇంకేముంది ఈ స్థలాన్ని సదరు కార్మికుడు కబ్జా చేశారు. ఈ స్థలం గజం రూ.40 నుంచి రూ.45 వేలు మార్కెట్లో ధర పలుకుతుంది. ఈ లెక్కల ప్రకారం.. ఆక్రమణకు గురైన స్థలం విలువ రూ.25 లక్షలకు పైగానే ఉంటుంది. మున్సిపాలిటీలో పని చేసే ఆ కార్మికుడు కొంతమంది అధికారులు సహాయంతో ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్ పొందాడు. నిబంధన ప్రకారం.. ఇల్లు నిర్మిస్తేనే ఇంటి నెంబర్‌ను మంజూరు చేయాల్సి ఉంటుంది. అయితే అందుకు విరుద్ధంగా మున్సిపాలిటీ అధికారులు ప్రభుత్వ భూమికి ఇంటి నెంబర్ ను కేటాయించటం విశేషం. కమిషనర్ 2025 సంవత్సరం డిసెంబర్ నెల 5వ తేదీన ఈ ప్రభుత్వ భూమికి అంబడిపూడి శ్రీకాంత్ పేరు పై 11114/తి/తి/1 ఇంటి నెంబర్ ను అధికారులు కేటాయించారు. ఇల్లే లేని ప్రభుత్వ స్థలానికి శ్రీకాంత్ 2025 2026 సంవత్సరానికి 1164 రూపాయలు మున్సిపాలిటీకి ఇంటి పన్నును చెల్లించాడు. అయితే సదరు కార్మికుడు మున్సిపాలిటీలోని ప్రస్తుతం ఉన్న ఉన్నతాధికారితో పాటు కొంతమంది అధికారులను ప్రసన్నం చేసుకొని కార్యాలయంలో అన్ని తానై వ్యవహరిస్తున్నారనే విమర్శలు మున్సిపాలిటీ సిబ్బందిలోనే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వైరా మున్సిపాలిటీలో ప్రభుత్వ భూమికి అక్రమ ఇంటి నెంబర్ కేటాయించిన వ్యవహారంపై విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు

కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో హుండీలను శుక్రవారం లెక్కించారు.ఖమ్మం దేవాదా య ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్.సమత పర్యవేక్షణలో కార్యనిర్వహణా ధికారి కొండ కింది వేణుగోపాల చార్యులు సమక్షంలో హుండీలను లెక్కించారు.




## అక్రమంగా నిల్వ చేసిన సిలిండర్లు స్వాధీనం

### కేసు నమోదు జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్

ఖమ్మం మార్చి 20, ప్రభాత వార్త:

అక్రమంగా నిల్వ చేసిన 39 ఎల్పిజి సిలిండర్లు ను స్వాధీనం చేసుకొని 6 ఎ కేసులు నమోదు చేసినట్లు జిల్లా సివిల్ సప్లయ్ అధికారి చందన్ కుమార్ తెలిపారు. అక్రమ ఎల్పిజి సిలిండర్ల నిల్వపై మూడు వేర్వేరు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 39 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. రఘునాథపాలెం మీసేవా కేంద్రంలో తనిఖీ సందర్భంగా అక్రమంగా నిల్వ చేసిన 32 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. మీసేవా ఆపరేటర్ అయిన జంగాల దుర్గారావు పై కేసు నమోదు చేశారు . ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్‌లో భవాని బిర్యాని హోటల్‌లో నిర్వహించిన తనిఖీలో వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న 3 గృహ వినియోగ సిలిండర్లను ఉపయోగించిన నేరానికి 6 ఎ కేసు నమోదు చేశారు. రఘునాథపాలెంలోని సితారా హోటల్‌లో తనిఖీ జరిపి అక్రమంగా నిల్వ చేసిన 4 ఎల్పిజి సిలిండర్లు స్వాధీనం చేసుకొని హోటల్ నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు చందన్ కుమార్ తెలిపారు.



## దోశ ధర భారమాయె...కూలీ కడుపు ఖాళీ యాయె..!

### కమర్షియల్ గ్యాస్ కొరతతో సామాన్య ప్రభావం.

### ఆందోళన చెందుతున్న వ్యాపారులు.

ఏన్కూరు,మార్చి 20, ప్రభాతవార్త :

ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ముగా చమురు ధరలు పెరగడం..గ్యాస్..సరఫరాలో అంతరాయం కలగడం వల్ల సాధారణ హోటళ్లు..స్ట్రీట్ ఫుడ్ సెంటర్ లపై తీవ్ర ప్రభావం పడుతుంది.? సాధారణ హోటళ్లు..వీధి వ్యాపారులపై కాకుండా పేద మధ్యతరగతి ప్రజలపై కూడా ఎక్కువ ప్రభావం చూపుతుంది.అంతే కాకుండా రోజువారి కూలీలు స మయం తప్పితే..వీధి వ్యాపారుల వద్దనే ఎక్కువ వరకు కొనుగోలు చేసి వారి ఆకలి తీర్చుకుంటారు.సాధారణ హోటల్లో నిర్వహణ ఖర్చులు పెరగడంతో.. వారు కూడా తయారు చేసే వస్తువులను భారీగా ధరలు పెంచి అమ్ముతున్నా రు.ఇలా చేయడం వల్ల సాధారణ ప్రజలకు ఎంతో భారం పడుతుంది.

**కమర్షియల్ సిలిండర్ ధరల పెంపు..**

19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరపై సుమారు 115 రూపాయల వరకు భా రం పడింది.పెద్ద నగరాలలో దీని ధర సుమారు 2,076 రూపాయలకు చేరు కుంది.ధర భారీగా పెరగడం..సాధారణ హోటల్ యాజమానాలు భారముగాభావిస్తున్నారు.గత్యంతరం లేక ధరలు పెంచాల్సి వస్తుందని వాపోతున్నారు.

**బ్లాక్ మార్కెట్..**

గ్యాస్ సరఫరా కోత వల్ల కొన్నిచోట్ల 2000 రూపాయలు ఉండాల్సిన గ్యాస్ సిలిండర్ ను 3,000 నుండి 4,500 రూపాయలు వరకు అధిక ధరలకు కొను గోలు చేయాల్సి వస్తుందని తెలుపుతున్నారు.

**ఆహార పదార్థాల ధరల పెంపు..**

టిఫిన్లు..మీల్స్కు..న్న హోటళ్లలో ఇడ్లీ..దోశ..పూరి వంటి టిఫిన్ల ధరలు ప్లేటు కు పది రూపాయల నుంచి.. ఇరవై రూపాయల వరకు..పెరిగాయి.సాధారణ భోజనం ధరలపై 20 శాతం నుండి..30 శాతం



వరకు అదనపు భారం ప్రజల పై పడుతుంది.సాధారణంగా పేద ప్రజల నుండి..ధనిక ప్రజల వరకు తీసుకు నే టీ..కాఫీ వంటి వాటిని గ్యాస్ ధరలతో పాటు..పాలు..చక్కర ధరలు కూడా ప్రభావితం కావడంతో.. టీ..ధర దాదాపు రెండు నుంచి ఐదు రూపాయలు వ రకు ధర



పెరుగుతుంది.

**మెనూ లో మార్పులు..**

ఎక్కువసేపు ఉడికించాల్సిన లేదా ఎక్కువ గ్యాస్ వినియోగించే వంటకాల ను..కొన్ని రకాల కూరలను హోటల్ యాజమానులు..మెనూ నుండి తొలగి స్తున్నారు.కొన్నిచోట్ల దోశలు..పూరీలు..సమోసా వంటి ఐటమ్స్ అందుబాటు లో ఉంచడం లేదు.

**ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ..**

గ్యాస్ కొరతను అధికమించడానికి చిన్న హోటళ్లు..కట్టెల పొయ్యిలు లేదా.. బొగ్గు పొయ్యిలు వైపు మళ్లుతున్నారు.మరికొందరు ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టవ్ లను వాడుతున్నారు.దీని వలన విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉంది.

**వ్యాపారాలపై ఒత్తిడి..**

ధరలు పెంచితే కస్టమర్లు..రారనే భయంతో..చాలామంది వీధి వ్యాపారులు.. పెరిగిన ఖర్చును తామే భరిస్తూ..తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామ ని వాపోతున్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే..చిన్న టిఫిన్ సెంటర్లు..తోపు డు బండ్ల వ్యాపారులు తమ షాపులను మూసి వేయాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గ్యాస్ ధర పెరగడంతో ఈ ధర పెంచాల్సి వచ్చింది..**

**కొండయ్య,టీ స్టాల్ యజమాని..**

ధర పెంచడంతో..టీ..యొక్క అమ్మకం తగ్గు ముఖం పట్టింది.కమర్షియల్ సి లిండర్ అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలి.

**కమర్షియల్ గ్యాస్ కొరతతో ఉపాధి కరువు..**

నాగేశ్వరరావు. మిర్చి బండి. నిర్వాహకుడు..


కమర్షియల్ గ్యాస్ కొరతతో ఉపాధి కోల్పోవాల్సి వస్తుంది.నా దగ్గరకు వచ్చే ప్రజలు..పేద..రోజువారి కూలీలు మాత్రమే వస్తున్నారు.వారికి నేను సరియైన ధరకు విక్రయించలేకపోతున్నాను.వెంటనే గ్యాస్ కష్టాలను తీర్చే విధంగా ప్ర భుత్వం చర్యలు తీసుకోవాలి.

**టిఫిన్ ధర పెరగడంతో ఆర్థిక భారం..**

**రోశయ్య.**

రోజువారి కూలీ.. నేను ప్రతిరోజు రోజువారి కూలి పని చేయడానికి ఉదయం ఇడ్లీ కానీ..దోశ గా ని తిని పనికి వెళ్తాను.ప్లేట్ టిఫిన్ ధర పెరగడంతో ఆర్థిక భారం ఎక్కువ అవు తుంది.రోజు 10 నుండి 20 రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది.వెం టనే ప్రభుత్వం ధరలు నియంత్రించాలి.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సమాచార హక్కు చట్టం కమీషనర్ పివి శ్రీనివాస్



భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే లక్షీ మ్మతాయారు, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో పివి శ్రీనివాస్కు ఆలయ వైదిక సిబ్బంది వేద ఆశీర్వచనం అందజేశారు. అలాగే దేవస్థానం తరపున జ్ఞాపికను, తీర్థ ప్రసాదాలను ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్, పట్టణ ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.




## లేబర్ కోడ్‌ల అమలుతో సంక్షేమ బోర్డు తూట్లు

**- బీసీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు**

**- భద్రాచలంలో ప్రారంభమైన మూడు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు**



భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల అమలుతో భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు తూట్లు పడుతున్నాయని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు ఆరోపించారు. భద్రాచలంలో చాంబర్ ఆఫ్ కామర్స్ భవన్ లో మూడు రోజులు పాటు జరగనున్న రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి నాయకత్వ శిక్షణా తరగతులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే జీవో నెంబర్ 12 ను సవరించాలని డిమాండ్ చేశారు. సిఎస్ సి హెల్త్ టెస్టులను రద్దుచేసి సంక్షేమ బోర్డు ద్వారా ప్రతి కార్మికుడికి హెల్త్ కార్డు ఇవ్వాలని 60 సంవత్సరాల వయస్సు నిండిన కార్మికులకు ప్రతినెల రూ.3000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ , తమిళనాడు ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధంగా కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ సొంత ఇంటి నిర్మాణానికి నిధులు సమకూర్చాలన్నారు. రాష్రంలో నిర్మాణ రంగ సంక్షేమ బోర్డుకు కార్మిక సంఘాల తోటి సలహా మండలి ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సీఐటీయు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి క్లాసులలో భాగంగా బదిలీ రోజు వర్తమాన రాజకీయాలు కార్మిక వర్గం పై ప్రభావం అనే అంశంపై ఏజె రమేష్ బోధించారు. ప్రధాని మోదీ సర్కార్ పేద ప్రజలు, కార్మిక వర్గంపై భారాలను వేయటం ప్రారంభించిందని ఆరోపించారు. మోదీ అనుసరించిన అమెరికా అనుకూల విధానాల వల్లే ఈరోజు గ్యాస్, పెట్రోలియం కొరతలు భారతదేశంలో ప్రారంభమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎంబి నర్సారెడ్డి జిల్లా సిఐటియు శ్రామిక మహిళా కన్వీనర్ జి పద్మ, ఎర్రంశెట్టి వెంకట రామారావు, నకిరికంటి నాగరాజు, సుధాకర్, అప్పారావు, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

## నిరుపేద వ్యక్తికి సఖి మహిళా మండలి సహాయం



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామంలో గల మడివి ముత్తయ్య అనే నిరుపేద వ్యక్తికి సఖీ మహిళా మండలి సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు వివరాల్లోకి వెళితే ముత్తయ్యకి గత కొన్ని రోజుల క్రితం రక్తపోటు పెరగడంతో మెదడులో ఎడమ భాగంలోని నరం చిట్లి రక్తస్రావం జరిగి ఆ ప్రదేశంలో రక్తం గడ్డకట్టింది దాని కారణంగా కుడి చేయి కుడి కాలు పడిపోయాయి రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం ఇది గమనించిన స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు స్పందించి గురువారం నాడు ఆ వ్యక్తిని పరామర్శించి ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబానికి అందించారు ఈ విషయాన్ని బిఎల్ఎఫ్ నిర్వాహకుల ద్వారా తెలుసుకున్న భద్రాచలం సఖీ మహిళా మండలి సభ్యులు శుక్రవారం ముత్తయ్య ఇంటికివెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 2000/రూ బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ సున్నం రమేష్ గ్రామ పెద్దలు శ్యామల సూర్యనారాయణ మడివి నారాయణ సఖీ మహిళా మండలి సభ్యులు యాశం ఈశ్వరమ్మ, కుంజా రమాదేవి కొమరం సత్యవతి తుష్టి లక్ష్మి మిడియం రంజిత కారం ప్రియాంక మిడియం శాంతి సిరిసాని స్వప్న కొమరం నిర్మల కారం రామమ్మ మడివి జ్యోతి మోనిక కుంజా దుర్గ భూక్యా హేమలత తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులను ఆదివారం వరకు పూర్తిస్థాయిలో ప్యాకింగ్ చేసి భద్రగిరి మార్టులో ర్యాకుల వారిగా అమర్చాలి

**భద్రాచలం ప్రభాతవార్త:** ఈ నెలలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్‌కు నిత్యావసర సరుకులు సేకరిస్తున్న ప్రత్యేక అధికారులు సేకరించిన నిత్యవసర సరుకులను ఆదివారం వరకు పూర్తిస్థాయిలో ప్యాకింగ్ చేసి భద్రగిరి మార్టులో ర్యాకుల వారిగా అమర్చాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో భద్రగిరి మార్ట్ లో అమర్చవలసిన వివిధ రకాలైన నిత్యవసర సరుకుల సేకరణ వివరాల గురించి సంబంధిత యూనిట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రగిరి మార్ట్ ప్రారంభోత్సవ తేదీ దగ్గర పడుతున్నందున యూనిట్ అధికారులు ఆర్గానిక్ రైతుల నుండి మరియు ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా సేకరించిన వివిధ రకాల పప్పు దినుసులు, తృణధాన్యాలు, గృహ అవసరానికి పనికి వచ్చే ఆహార పదార్థాలు అన్నీ ఆదివారం లోపు ప్యాకింగ్ అయిపోవాలని అన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు ఎక్కువగా అవసరం పడే నిత్యవసర సరుకులను అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఎస్ హెచ్ జి గ్రూప్ మరియు ఆర్గానిక్ నిత్యవసర సరుకులు సరఫరా చేసే మహిళలు మరియు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కొన్ని సూచనలు ఇస్తూ ఖమ్మంలోని ఎస్ హెచ్ జి మహిళలు నడుపుకునే మహిళా మార్ట్ ను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన మహిళలకు మరియు రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి భద్రగిరి మార్ట్ రూపకల్పన చేసి ప్రారంభిస్తున్నామని, వారు తయారు చేసే వ్యవసాయ వస్తువులే కాక జనరల్ గా లభించే ఇతర ఆహార వస్తువులను కూడా భద్రగిరి మార్ట్ లో లభించేలా చూస్తున్నామని, అందుకు భద్రగిరి మార్ట్ కి సరఫరా చేసే వివిధ రకాల తినుబండారాలు, పప్పులు ,పచ్చళ్ళు, బియ్యం ఇతర నిత్యవసర సరుకులు నాణ్యతగా ఉన్నవి సరఫరా చేయాలని అన్నారు. మీరు సరఫరా చేసిన నిత్యవసర సరుకులను వినియోగదారులు కొనుగోలు చేసి నాణ్యత బాగుందని అన్నప్పుడే మీరు సరఫరా చేసిన నిత్యవసర సరుకులకు మరియు భద్రగిరి మార్ట్ కు మంచి పేరు వస్తుందని అలాగే అభివృద్ధిలోకి వచ్చి కొందరికి జీవనోపాధి కల్పించడానికి దోహదపడుతుందని అన్నారు. ఎంపిక చేయబడ్డ ఎస్ హెచ్ జి మహిళలు మరియు ఆర్గానిక్ నిత్యవసర సరుకులు సరఫరా చేసే యజమానులు శనివారం వరకు భద్రగిరి మార్ట్ కు సరఫరా చేయాలని అన్నారు. భద్రాచలంలో గిరిజనులకు ఆర్థిక చేకూర్పు అందించడానికి ప్రారంభిస్తున్న భద్రగిరి మార్ట్ లో నాణ్యత, మన్నిక గల అన్ని రకాల సేంద్రియ నిత్యవసర సరుకులు సరసమైన ధరలకు అందించడానికి ఐటీడీఏ తరఫున ముందుకు వస్తున్నందున కొనుగోలుదారులు తప్పనిసరిగా భద్రగిరి మార్ట్ ను సందర్శించి ఇష్టమైన నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి గిరిజన మహిళలకు ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం ఎస్ సి హెచ్ జి మహిళలు తీసుకొచ్చిన ఇతర నిత్యవసర సరుకులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, ఏవో సున్నం రాంబాబు, డీఎం జీసిసి సమ్మయ్య, ఏసీఎంఓ రమేష్, జేడీఎం హరికృష్ణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

## ముస్లిం అధికారులు, సిబ్బందికి రంజాన్ శుభాకాంక్షలు

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం,ప్రభాతవార్త:



ఏజెన్సీ ఏరియాలోని ఆదివాసి గిరిజన కుటుంబాలకు మరియు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న వివిధ కార్యాలయాల్లో మరియు ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న ముస్లిం అధికారులకు, సిబ్బందికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం తన చాంబర్ నుంచి శనివారం జరుపుకునే రంజాన్ పండుగ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలుపుతూ, ముస్లిం కుటుంబాలు ధనిక, బీద అని తేడా లేకుండా రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజులు పాటు కఠినమైన ఉపవాసాలతో ఉండి ఆచరించే పిత్రా, జకార్త్ వంటి నియమాలు పేదవాడి ఆకలిని శ్రమను గుర్తు చేసేవని, తన సంపాదనలో కొంత భాగాన్ని పేదల ఆకలి తీర్చేందుకు కేటాయించడం ఎంతో గొప్ప విషయమని,మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచ మానవాళికి సుచరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించి శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని తెలుపుతూ మరి ఒకసారి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు.

## సాగునీటి కోసం పంప్ హౌస్ నిర్మాణ పనులు ప్రారంభం



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో బి ఆర్ ఎల్ ఎఫ్ (భారత్ రూరల్ లైవెల్ హుడ్ ఫౌండేషన్) అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతుల వ్యవసాయ భూములకు సాగునీరు అందించేందుకు పంప్ హౌస్ నిర్మాణ పనులు చేపట్టింది ఈ పనులను స్థానిక సర్పంచ్ శీలం కమల శుక్రవారం భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు 34 రైతు కుటుంబాల వ్యవసాయ భూమికి సుమారు 50 ఎకరాలు వ్యవసాయానికి నీరు అందించడం కొరకు పంపు హౌస్ నిర్మాణాన్ని సంస్థ చేపట్టింది అలాగే పైపులైన్ నిర్మాణ పనులను కూడా చేపట్టారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎల్.ఎఫ్ దుమ్ముగూడెం టెక్నికల్ ప్రతినిధి రమేష్ సి ర్ పి మల్లేష్ కె.వి రత్నం గ్రామస్తులు శీలం ప్రసాద్ చలపతి రమేష్ భాస్కర్ కామరాజు సొందే శ్రీను పరమేష్ పాయం లక్ష్మయ్య సొందే ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 24 డోమోస్టిక్ సిలెండర్లు స్వాధీనం

భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారి వారి ఆదేశాముల మేరకు సివిల్ సప్లై సుబ్బంది బి. రాజులు, రాంబాబు, భద్రాచలం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఎకకాలంలో స్థానిక హోటల్స్‌పై మెరుపు దాడి చేసి 24 డోమోస్టిక్ సిలెండర్లను స్వాధీనం చేసుకున్నారు. అట్టి సిలెండర్లను సేఫ్ కష్టడి కొరకు స్థానిక గ్యాస్ ఏజెన్సీ వారికి అప్పగించినారు. రెస్టారెంట్ లేదా హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ నడిపే వారు గృహ అవసరాలకు ఉపయోగించే సిలెండర్లను వాడవద్దని ఆలా వాడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై బి.రాజులు హేచ్చరించారు.

# మానవత్వానికి మారు పేరు రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు

**నర్సంపేట కండక్టర్ కుటుంబానికి రికార్డు స్థాయిలో రూ. 5,21,936 లక్షలు అందజేత**

**ఆర్టీసీలో హెల్పింగ్ హ్యాండ్స్ ఏర్పాటు : డాక్టర్ గొలనకొండ వేణు**

మార్చి 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఇటీవల నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా... యావత్తు రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు రికార్డు స్థాయిలో మొట్ట మొదటి సారిగా ఆ కుటుంబానికి 5 లక్షల 21 వేల 936 రూపాయలను గొలనకొండ వేణు ఆధ్వర్యంలో శుక్రవారం అందించి స్ఫూర్తిగా నిలిచారు. వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లారుగూడ గ్రామానికి చెందిన బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ నర్సంపేట డిపోలో గత 15 సంవత్సరాలుగా కండక్టర్ గా పని చేశాడు. జనవరి 20న అతను బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించాడు. ఎంతో భవిష్యత్తు గల అట్టి యువకుడు చనిపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. అభం శుభం తెలియని ఇద్దరు చిన్న పిల్లలు ఆద్య (9), అభినవ్ (7), భార్య భవాని దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. వీరి యొక్క కుటుంబ పరిస్థితికి చలించిన అదే డిపోకు చెందిన డాక్టర్ గొలనకొండ వేణు తన ఫోన్ పే నెంబర్ తో రాష్ట్రానికి సంబంధించిన పలు ఆర్టీసీ వాట్సాప్ గ్రూపులలో చేరవేసి సహాయం కోరారు. దీనికి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులు చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మానవతమూర్తులు ముందుకు వచ్చి స్పందించారు. సుమారు 85 డిపోల నుండి 1,000 మందికి పైగా అత్యధిక సంఖ్యలో స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. అంతే కాకుండా ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు కూడా స్పందించారు. వీరికి తోడు అద్దె బస్సు డ్రైవర్లు, ఇతరులు కూడా మానవత్వంతో ముందుకు వచ్చి ఔదార్యం చాటారు. 5 లక్షల రూపాయలను భవిష్యత్తులో రాజ్ కుమార్ కూతురు ఆధ్య పెళ్లి నిమిత్తం నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేశారు. మిగతా రూ. 21,936 రూపాయలను భార్య భవానీకి అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రతి ఒక్కరికి వేణు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీలో హెల్పింగ్ హాండ్స్ ఏర్పాటు: డాక్టర్ గొలనకొండ వేణు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో " హెల్పింగ్ హాండ్స్ " ( ఆర్టీసీ ఉద్యోగుల ఆపన్న హస్తం ) ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గొలనకొండ వేణు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన "హెల్పింగ్ హ్యాండ్స్" రాష్ట్ర కమిటీని ప్రకటించారు. భవిష్యత్తులో క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలను లక్షల్లో ఆదుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. దీనికి ప్రతి నెల ఆర్టీసీ ఉద్యోగుల నుండి 50 రూపాయలను కోరుతున్నాడు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ రావు, పెద్ది రవీందర్, యాసం రంజిత్ యాదవ్, ఎ. యుగేందర్, కంతేటి సుబ్బారావు, ఎన్ సి ఈ రాజు, సంతోష్ కుమార్ లకావత్, వై. నాగరాజు, ముత్యాల రవీందర్, కందికొండ మోహన్, వేమునూరి గణేష్, బొడిగె రాజు, మంద రాజు, నల్ల శ్రీనివాస్, జె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చలమాల వర్ధంతి

పెనుబల్లి, మార్చి 20, ప్రభాతవార్త:



పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర్ లో చలమల గంగాధర్ వర్ధంతి శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గంగాధర్ స్తూపం వద్ద సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి జెండాని ఆవిష్కరించి నివాళులర్పించారు. గంగాధర్ చిత్రపటానికి వీఎం బంజర సర్పంచ్ భూక్య ప్రసాద్ పూలమాల వేశారు. మండల కార్యదర్శి గాయం తిరపతి రావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో శీలం మాట్లాడుతూ పేదలకు ఇస్తున్న పథకాలపై మరిన్ని రాయితీలు ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతర పోరాటం చేయడం ద్వారానే ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టం వంటి ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతం చేయగలిగామన్నారు. సాధించిన హక్కులను నేడు కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుందని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు మేధావులు ప్రజాసంఘాలు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, వి ఎం బంజర్ ఉపసర్పంచ్ తాళ్లూరు రవి నాయకులు చిట్టి మోదుల కృష్ణయ్య, చెమట విశ్వనాథం, కండే సత్యం, మిట్టపల్లినాగమణి, చలమాల నరసింహారావు, మేకల బాజీ, కలకోట వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి రవీంద్ర, దండే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు సండ్ర రంజాన్ శుభాకాంక్షలు

పెనుబల్లి, మార్చి20, ప్రభాతవార్త:

ముస్లింల పవిత్ర పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర నిష్ఠ తో ఎంతో పవిత్రం గా నెల రోజుల ఉపవాస దీక్ష పూర్తి చేసిన ముస్లీం సోదరులను ఆ అల్లాహ్ ఎల్లప్పుడూ చల్లగా చూడాలని ఆయన అభిలాషించారు. త్యాగానికి, సోదరభావానికి, సహనానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన అన్నారు. రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అని ఆయన కోరారు.

# మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి.

## .జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం**

ప్రభాతవార్త సుబేదారి:

జిల్లాలో మహిళా శిశు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ పథకాలు, కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి, వివిధ కార్యక్రమాల అమలు తీరుపై ఆ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, అక్షయ పాత్ర భోజనం, పోషణ్ అభియాన్, పౌష్టిక ఆహారం, భేటీ బచావో.. భేటీ పడావో, అభివృద్ధి పనులు, తదితర అంశాలను ఇంఛార్జి జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఆయా విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న సామ్, మామ్ చిన్నారుల పట్ల ఆరోగ్యవంతంగా, బరువు పెరిగేవిధంగా మహిళా శిశు సంక్షేమ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల భవనాలు ఎక్కడైనా బాగాలేకపోతే స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోకి మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాలలకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదల/ నిర్మూలనపై ఈ నెల 26 న పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలల పరిరక్షణ విభాగం అధికారులు హాజరై బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా సఖీ కేంద్రం సేవలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భేటీ బచావో భేటి పడావో కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో సీడీపీవోలు స్వరూప, ఉమా, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధురాణి, ఇంచార్జి డీసీపీవో ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్ వో రవికృష్ణ, సఖీ కేంద్రం అడ్మిన్ హైమావతి, శిశు గృహ మేనేజర్ మాధవి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, డీహెచ్ డబ్ల్యు కో ఆర్డినేటర్ కళ్యాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్లో బ్రాహ్మణుల ఊసే లేదు

**భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జు**

నర్సింహులపేట, మార్చి20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బ్రాహ్మణుల ఊసే లేదని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కమ్యూనిటీ అభివృద్ధి కొరకు పథకాలను రూపొందించాలని, గౌరవ వేతనం పెంపు, ధూప దీప నైవేద్యం కింద అర్చకుల కోసం రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన బ్రాహ్మణులకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ అందించి విద్యార్థులకు ప్రభుత్వ గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూల్లో ప్రవేశాలు, కాలేజీల్లో ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ అంతా మోసమని చెవుల్లో పువ్వు పెట్టి ఆర్ గ్యారెంటీ ల పేరుతో మోసం చేసిందన్నారు.

# అర డజన్ అబద్ధపు హామీలు....

**420 వేషాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ....**

**బిజెపి మాజీ అధ్యక్షురాలు రావు పద్మ హనుమకొండలో భారీ ర్యాలీ.**

**ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ్మ...**

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నేతలు , జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.**

ప్రభాత వార్తా సుబేదారి:

"అర డజన్ అబద్ధపు హామీలు.. 420 వేషాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సకల జనులను సర్వం మోసం చేసింది" అని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు హనుమకొండలో భారీ ర్యాలీ మరియు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి రాణి రుద్రమ్మ గారు హాజరైయ్యారు. హనుమకొండ అదాలత్ జంక్షన్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఒక్క హామీని కూడా సరిగ్గా అమలు చేయకుండా ప్రజలను వంచిస్తోందని మండిపడ్డారు. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సమస్యలను గాలికొదిలేశారని, డి.ఏ. (దీతి) బకాయిల చెల్లింపులో జాప్యం చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ భారతి పేరుతో నెలకొన్న గందరగోళాన్ని చక్కదిద్దడంలో ప్రభుత్వం విఫలమైందని, స్థానిక ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఓరుగల్లు నగర అభివృధి కొరకు స్మార్ట్ సిటీ, అమృత్, హృదయ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ , టెక్స్టైల్ పార్క్ వంటి ఎన్నో పథకాలను ఇస్తే వాటిని అమలుచేయలేక నిర్వీర్యం చేసిన ఘనత ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వంది. బీజేపీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని, ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ప్రతి ఇంటా రంజాన్ పండుగ సంతోషాలు వెల్లివిరియాలి...

- దానధర్మాల ద్వారా పేదల కళ్లలో ఆనందం చూడటమే నిజమైన పండుగ
- జిల్లా ప్రజలందరికీ పవిత్ర ఈద్‌ఉల్‌ఫితర్ శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా






**కొత్తగూడెం, మార్చి 20 ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సమానత్వానికి, మానవత్వానికి నిలువుటద్దమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని వారు ముస్లిం కుటుంబాలకు, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ముస్లిం సోదరులందరూ ఎంతో సంతోషంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. నెలరోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని గడపడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా జకాత్ వంటి దానధర్మాల ద్వారా పేదవారి ఆకలి తీర్చడం రంజాన్ పౌనఃపున్యాన్ని చాటుతుందని వారు వివరించారు. భద్రాద్రి జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరు అని, అల్లాహ్ ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని వారు ప్రార్థించారు. మనిషిలోని స్వార్థాన్ని వీడి, తోటివారికి సహాయపడే గుణాన్ని ఈ పండుగ పెంపొందిస్తుందని తెలిపారు. పవిత్ర ప్రార్థనలు సమాజంలో శాంతిని, ఐక్యతను నెలకొల్పాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సంప్రదాయ బద్ధంగా, ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని వారు కోరారు.

# జాటోత్ ఠాను నాయక్ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్




**కొత్తగూడెం టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** గడిల పాలనకు వ్యతిరేకంగా విసునూర్ దేశ్‌ముఖ్ దొరల పాలనకు, నిజాం నవాబు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ చేసిన పోరాటం ఆదర్శనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ అన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో జాటోత్ ఠాను నాయక్ 77వ వర్ధంతి కార్యక్రమాన్ని గిరిజన లంబాడి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు ముందుగా జాటోత్ ఠాను చిత్రపటానికి జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ ఉద్యమ స్ఫూర్తితో ఎన్నో పోరాటాలు చేసిన ఠాను నాయక్ కోసం చరిత్రలో ఒక పేజీ ఉంటుందని, సాయుధ పోరాటంలో ఎందరో అమరులయ్యారని కానీ ఠాను నాయక్ కుటుంబంలో 4 గురిని కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన ఘనత తెలంగాణ మరిచిపోదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం దుశ్చర్యలను ఎదురించి రజాకార్ల తుపాకీ గుళ్ళకి వెనక్కి తగ్గని గొప్ప పోరాట వీరుడు ను ఠాను నాయక్ అని, నల్లా నర్సింహులు, మల్లు స్వరాజ్యం, భీంరెడ్డి, నర్సింహారెడ్డి తో కలిసి జాటోత్ ఠాను నాయక్ నాయక్ వీరోచిత పోరాటం చేశారన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో నిజాం పాలనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేసిన జాటోత్ ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని సాబీర్ పాషా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన లంబాడి సంఘాల జేఏసీ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, జుంకీలాల్ నాయక్, ప్రసాద్ నాయక్, లచ్చు నాయక్, సురేష్ నాయక్, పూర్ణచందర్ నాయక్, ఉపేందర్ నాయక్, హరిలాల్ నాయక్, రవి నాయక్, భాను ప్రసాద్ నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత విశ్వాసంలో సగ భాగం...

- నీరు, మానవాళికి దేవుడు ఇచ్చిన గొప్ప వరం
- జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్





**రుద్రంపూర్, మార్చి 20 ప్రభాతవార్త:** స్వచ్ఛత విశ్వాసం లో సగ భాగం అని, నీరు, మానవాళికి దేవుడు ఇచ్చిన గొప్ప వరమని, దానిని అపరిశుభ్రం చేయవద్దని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. నడిచే దారిలో, చెట్ల నీడలో, ప్రవహించే నీళ్లలో మల మూత్ర విసర్జన చేయడం మహా పాపం అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం "జుమ్మతుల్ విదా" సందర్భంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ గ్రామపంచాయతీ లోని" మస్జిద్ ఎ ఖుబా" ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మన చుట్టూ ఉన్న ప్రదేశాలను అపరిశుభ్ర పర్చడం ముఖ్యంగా ప్రాణ కోటికి మూలాధారమైన నీటిని కలుషితం చేయడం, ఆరాధనలు ఇతరులకు చూపడానికి ప్రదర్శన కోసం చేయడం మహ పాపం అని ఇస్లాం బోధిస్తుంది అన్నారు. భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం కల దేశం అని, ఇక్కడ ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా వారి వారి ఆరాధనలు చేసుకోవాలి అని అన్నారు. మీ చేతల ద్వారా, మీ చేష్టలతో చివరికి సైగలతో సాటి మానవాళికి నష్టం కష్టం కలిగించ రాదని అల్లాహ్ సెలవిచ్చాడు అని తెలిపారు. నెల రోజుల ఉపవాస దీక్ష తో అలవర్చుకున్న మంచి మానవతా విలువలు మిగతా పదకొండు నెలలు ఆచరించి సమాజంలో ఆచరణలో చూపాలని కోరారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. అలాగే మనసులో కల్మషం, ఈర్ష్య, ద్వేషం, పగప్రకోపాల దరి చేరకుండా నివ్వకుండా ప్రేమానురాగాలు పంచుతూ పరస్పరం కలిసి మెలిసి జీవించాలి అని కోరారు. ఈ సందర్భంగా రంజాన్ నెల సాంతం మసీదు లో స్వచ్ఛంద సేవ చేసిన సోను బాయ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మోలానా మజహర్, అధ్యక్షుడు అజీజ్ ఖాన్, షబ్బీర్, సోను బాయ్, రఫీ, మేనేజర్ అజ్వర్, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు, సంక్షేమ బడ్జెట్

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు వ్యవసాయ బడ్జెట్, అన్ని వర్గాల సంక్షేమ బడ్జెట్ అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టగా, బడ్జెట్లోని రంగాలకు కేటాయించిన బడ్జెట్ పై కొత్వాల స్పందించారు. బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 23,179 కోట్లు కేటాయించి రైతుల సంక్షేమం పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటిందన్నారు. విద్యా రంగాన్ని సమూల మార్పులు తెచ్చే విధంగా 26,674 కోట్లు కేటాయించిందన్నారు. పంచాయతీ రాజ్ కు 33,688 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు 12,789 కోట్లు, మున్సిపల్ శాఖకు 17,907 కోట్లు, గృహ నిర్మా శాఖకు 7,430 కోట్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 12,511 కోట్లు, షెడ్యూల్ కులాల అభివృద్ధికి 11,784 కోట్లు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి 7,937 కోట్లు, నీటి పారుదల శాఖకు 22,615 కోట్లు కేటాయించి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బడ్జెట్ ప్రవేశ పెట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకై చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నదని కొత్వాల అన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కార్..

- ఇంకెన్నాళ్లను ప్రజలను మోసం చేస్తారు..
- కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా...
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కొత్తగూడెం టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పిన రేవంత్ సర్కార్ నిలువునా ముంచేసింది, పేరుకు మాత్రమే డిక్లరేషన్లు అంతే కానీ ప్రజలకు మాత్రం చేసిందేమీ లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అలవికాని హామీలు ఇస్తూ ఇంకెన్నాళ్లు రైతులు, విద్యార్థులు, ప్రజలను మోసం చేస్తారని ఆరోపించారు. మహిళలకు చెప్పిన మహాలక్ష్మీ పథకంలో నెలకు రూ.2500భృతి ఏమైందని ప్రశ్నించారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కూడా అందరినీ నిరాశ పరిచే విధంగానే ఉందన్నారు. లక్ష ఉద్యోగాలు చెప్పారే కానీ ఇప్పటి వరకు ఒకరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్, కొత్త పింఛన్ల జాడే లేదని అన్నారు. ఇంకెన్నాళ్లను ప్రజలను మోసం చేస్తారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామ రాజు, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, పోడియం బాలరాజు, పున్నం భిక్షపతి, ఏనుగుల వెంకటరెడ్డి, బోగి కృష్ణ, రాపాక రమేష్, మెట్ట వెంకటేష్, జాటోత్ వెంకన్న, పల్లపు వెంకటేశ్వర్లు, జబ్బూరి రమేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# 25 వేల నగదు పోగొట్టుకున్న వృద్ధురాలు

**- తక్షణమే స్పందించిన బ్లూకోట్ పోలీసులు**

**- పోగొట్టుకున్న నగదును తిరిగి అప్పగించిన సీఐ దోమల రమేష్**




**మధిర మార్చి 20 ప్రభాతవార్త:** వృద్ధురాలు పోగొట్టుకున్న నగదును గుర్తించి తిరిగి ఆమెకు పోలీసులు అప్పగించిన సంఘటన శుక్రవారం మధిర పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగింది. పట్టణం లోని ఎస్సీ కాలనీకి చెందిన దారమల్ల కనకమ్మ(70)శుక్రవారం ఉదయం పట్టణంలోని ఆకృతి వస్త్ర దుకాణం సమీపంలోని ఓ కొట్టు వద్ద టీ తాగేందుకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళిపోయింది. ఈ క్రమంలో తను వెంట తీసుకొచ్చుకున్న రూ.25వేల నగదు పోగొట్టుకుంది. ఈ విషయాన్ని గుర్తించి టీ షాపు వద్ద కు వచ్చి విచారించినప్పటికి డబ్బులు దొరకలేదు. దీంతో మధిర పట్టణ సిఐ దోమల రమేష్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన బ్లూకోట్ సిబ్బంది బాణావత్ కొండ, హోంగార్డ్ మధు లకు విచారణ చేయాలని ఆదేశించారు. తక్షణమే స్పందించిన వారు సిసి కెమెరా ఫుటేజ్ ల ఆధారంగా వృద్ధురాలు పోగొట్టుకున్న నగదు రోడ్డుపై పడి ఉండగా తీసుకున్న వ్యక్తిని గుర్తించి సదరు నగదును తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో వృద్ధురాలు కనకమ్మకు సీఐ దోమల రమేష్ ఎస్సై నవిత బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ కొండ హోంగార్డ్ మధు లతో కలిసి అప్పగించారు. వృద్ధురాలు పోగొట్టుకున్న నగదును తక్షణమే స్పందించి రికవరీ చేసిన కానిస్టేబుల్ లను సీఐ అభినందించారు.




# కాంగ్రెస్ బడ్జెట్ ....రైతు పక్షపాతి బడ్జెట్

**బోనకల్, ప్రభాతవార్త :**



శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామా కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందించారు.. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడం పై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు.. ఆర్థిక శాఖ మంత్రిమల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 23,179 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ కు 21,285 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రు 7,430 కోట్లు, రాజీవ్ విద్య వికాస్ నికి రు 6000 వేల కోట్లు, వైద్య ఆరోగ్య శాఖ కు 13,674 కోట్లు ఎస్సీ, ఎస్టీ బీసీల సంక్షేమానికి పెద్ద యెత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం, 6 గ్యారంటీల అమలుకు పద్దులో 50వేల కోట్లు అధిక మొత్తం కేటాయించారన్నారు.. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రూపదిద్దుతుందని తెలిపారు.. అందుకే విద్య వైద్యం వ్యవసాయ సాగునీటి రంగాల అభ్యున్నతి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని వివరించారు.

# కొనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలి..

**చింతకాని ప్రభాతవార్త మార్చి, 20 :**



మొక్కజొన్న రైతన్నలు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మత్కపల్లి ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు స్థానిక చింతకాని సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు మద్దతు ధరతో పాటు ఇతర సౌకర్యాలను కూడా అందుతాయని రైతులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించవచ్చని ఆయన అన్నారు రైతన్నలు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని రైతులు ఎవరూ అధైర్య పడవద్దు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లిభాస్కర్ గౌడ్ , వ్యవసాయ శాఖ అధికారి సోముల పల్లి మానస , చింతకాని సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు సర్పంచ్ కిలారు మనోహర్ బాబు చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఎండపల్లి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు బండి వెంకటేశ్వర్లు బండి ప్రసాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొప్పుల గోవిందరావు కొమ్మిని నాగేశ్వరరావు బండి తిరపయ్య,వడ్రానపు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి నిదర్శనం - వల్లభిలో ఘనంగా ఇఫ్తార్ విందు

**ముదిగొండ ప్రభాతవార్త:** వల్లభి గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ నాయకుడు బిచ్చాల అన్వేష్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కాకర్ల మాధవరావు, చేకూరి రామారావు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు గుడ్ సాహెబ్ మాట్లాడుతూ భారతదేశం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, అన్ని మతాల ప్రజలు ఐక్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం పాటిస్తున్న ముస్లిం సోదరులను అభినందిస్తూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా కాసిం మోలానా మసీద్ ఆలీం గురువును శాలువా మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే వల్లభి గ్రామానికి చెందిన ఏసు ప్రభు మాల ధరించిన యువకులు అభి, నాగేంద్ర బాబు, అరవింద్, బన్నీ, వినయ్ పాల్గొనడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గుడ్ సాహెబ్, ఫుల్ సాహెబ్, జానీ, హుస్సేన్, జాన్



మియా, దావూద్ సాహెబ్, అనిఫ్, ఉద్దండు సాహెబ్, అన్వర్, ఉస్మాన్ షరీఫ్, పరికపల్లి వినోద్, బోయినపల్లి రాంబాబు, బిచ్చాల లక్ష్మణ్, ఏసు రాము తదితరులు పాల్గొన్నారు.

# జనాకర్షణే తప్ప వాస్తవికత లేని బడ్జెట్

**- విద్యకు సరిపోని కేటాయింపులు...**

**- పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద ఉచిత వైద్యం స్వాగతిస్తున్నాం: టిఎస్ యుటిఎఫ్**

**బోనకల్, ప్రభాతవార్త:** జనాకర్షక పథకాలకే తప్ప ప్రస్తుత వ్యవస్థను బాగుచేసే విధంగా విద్యారంగానికి కేటాయింపులు లేవని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడింది. 2026 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే. ఇది మొత్తం బడ్జెట్లో 8.2 . ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆహ్వానించిందగిందే. గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసమే సరిపోవచ్చు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15 కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షి ంచి కనీసం 15 కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది...ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, ఉపాధ్యక్షురాలు బి. సౌభాగ్య లక్ష్మి ్ర, కోశాధికారి పి. నర్సింహారావు, ఎఫ్ డబ్ల్యూ ఎస్ కన్వీనర్ జిల్లా కోటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, కే. సురేష్, వి. రామారావు, ఆల్వాలనాగేందర్, ఎం. నారాయణ, సిహెచ్ కోటేశ్వరరావు, యు. గంగాభవాని, తదితరులు ఉన్నారు.



# చిట్టిల పాటల నిర్వాహకుడుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**ఎర్రుపాలెం, మార్చి 20 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన చిట్టి పాటల వ్యాపారి కొర్లకంటి రామచంద్రరావు చిట్టీ పాటలు నిర్వహిస్తూ తాము కట్టిన డబ్బులు ఇవ్వకుండా తమను మోసం చేశాడని బాధితులు శుక్రవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ముందుగా బాధితులు అందరూ జమలాపురం లోని రామచంద్ర రావు ఇంటి ఎదుట రోడ్డుపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఎర్రుపాలెం పోలీసులు వచ్చి బాధితులతో మాట్లాడారు. ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాలు జమలాపురం గ్రామానికి చెందిన చిట్టి పాటల నిర్వాహకుడు కొర్ల కంటి రామచంద్రారావు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో చిట్టి పాటలు నిర్వహిస్తున్నారని గత కొన్ని నెలలుగా చిట్టీలు పాడుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్నాడని బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. జమలాపురం చుట్టుప్రక్కల గ్రామాల సుమారు 90 మంది వ్యక్తుల ద్వారా సుమారు మూడు కోట్లు పైగా నగదు తీసుకొని వారికి అందుబాటులో లేకుండా పారిపోయాడని వెంటనే రామచంద్రరావు ఆచూకీ కనిపెట్టి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు.ఇప్పటికే రామచంద్రరావు ఖమ్మం ఐపి డిక్లరేషన్ చేశాడని బాధితులు ఆరోపించారు. ఎలాగైనా అతని పేరుతో జమలాపురంలో ఉన్న వెంకటేశ్వర మినీ ఫంక్షన్ హాల్ ని రికవరీ చేసి తమకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.బాధితుల పక్షాన గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి ఉపసర్పంచ్ చట్టు పార్వతి పోలీస్ స్టేషన్కు వచ్చారు.

# స్థానిక షైన్ హై స్కూల్ లో ముందస్తు రంజాన్ వేడుక...

**బోనకల్, ప్రభాతవార్త :**



స్థానిక షైన్ హై స్కూల్ లో ఈరోజు ముందస్తు రంజాన్ వేడుకలు చాలా ఘనంగా జరిగాయి...విద్యార్థులకు సేమ్యా ని పంపిణి చేసారు ...ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో నిష్టతో 30 రోజులు ఉపవాసాలు ఉండి పండుగను జరుపుకుంటారు అని రంజాన్ చాలా విశిష్టం అయినది అని,రంజాన్ పండుగ గొప్పదనాన్ని వివరించారు..తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు భోదనేతర సిబ్బందికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

## లాన్ టెన్నిస్‌లో సింగరేణి విజయ పతాకం

**- క్రీడా కారులను అభినందించిన అధికారులు...**





**కొత్తగూడెం, మార్చి 20 ప్రభాతవార్త:** మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసీఎల్) ఆధ్వర్యంలో ఒడిస్సా లోని సంబల్ పూర్ లో ఈ నెల 16,17,18 తేదీల్లో కోల్ ఇండియా స్థాయి లాన్ టెన్నిస్ పోటీలు జరిగాయి. మొత్తం సిఐఎల్ నుండి 9 కంపనీలు పాల్గొన్న సిల్ ఇంటర్ కంపెనీ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ లో సింగరేణి సంస్థ మొత్తం 3 గోల్డ్ మెడల్స్ ను సాదించినది. బి.సంజీవ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విభాగంలో, జే. శ్రీమన్నారాయణ వెటరన్ సింగిల్స్ విభాగంలో, వెటరన్ డబల్స్ విభాగం లో జి. మురళి కృష్ణ , జే శ్రీమన్నారాయణ చెరొక గోల్డ్ మెడల్ ని గెలుచుకొని కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేశారు. జీఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావులు ఈ టోర్నమెంట్‌లో గోల్డ్ మెడల్స్ గెలుచుకున్న క్రీడాకారులను అభినందించారు.

## మార్చి 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

**- ఐఎఫ్టియు పోస్టర్ ఆవిష్కరణ...**




**కొత్తగూడెం టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** కార్మికులకు ఉరితాళ్ళు గా మారే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మార్చి 23న సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెం బంగ్లోస్, బాబు క్యాంపు లఘు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్ లు మాట్లాడుతూ... కరోనా సమయంలో కార్మికులందరినీ ఇళ్లకు బంధింపజేసి, పరిశ్రమలను మూసివేసి ఎంతోమంది అమరుల త్యాగంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని వారన్నారు. ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానం తీసుకొస్తున్నారని మహిళలకు రాత్రిపూట పనిచేయాలనే నిబంధనలను తీసుకొస్తున్నారని కార్మికులకు మేనేజ్మెంట్ కు సంబంధం లేకుండా కార్పొరేట్ వ్యవస్థకు కార్మికులను తోత్తులుగా మార్చడం కోసం వస్తున్నాయి, లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మికులంతా పోరాడాలని 29 కార్మిక చట్టాల కోసం జరిగే పోరాటంలో భాగస్వామ్యం కావాలని ఆ క్రమంలో జరుగుతున్న మార్చి 23 న లేబర్ కమిషనర్ ముందు జరిగే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ రాజేష్ మణెమ్మ నాగక్క లక్షి ్మ పాల్గొన్నారు.

## రాను నాయక్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**- కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్ నాయక్**

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన బంజారా తెగకు చెందిన జాటోత్ రాను నాయక్ జీవిత గాథ ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయమని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ అన్నారు. ప్రజలను సంఘటితం చేసి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. రాను నాయక్ 76వ వర్ధంతి సందర్భంగా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో లక్షీ ్మదేవిపల్లి మండలంలో శుక్రవారం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో గణేష్‌నాయక్ పాల్గొని రాను నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ... 1948 సంవత్సరంలో హైదరాబాద్ సంస్థానంలో పోలీస్ యాక్షన్ ఏర్పాటు చేసిన సమయంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలను సంఘటితం చేసి ఎదురొడ్డి నిలబడ్డారన్నారు. ధర్మపురం తండా మొండ్రాయికి చెందిన రాను నాయక్ కుటుంబంలో తండ్రి హమూనాయక్, తల్లి మంగిలి, ఐదుగురు సోదరులు సైతం తెలంగాణ స్వరాజ్యం కోసం పోరుసల్పారని గుర్తుచేశారు. రాను నాయక్‌తో సహా తన ఆరుగురు సోదరులు సైతం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరమరణం పొందారని చెప్పారు. నేడు దేశంలో బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధనకై రాను నాయక్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్ , సర్పంచ్‌లు అజ్మీరా లైలా, గుగులోత్ ప్రేమిందర్, హతీరాం, కార్పొరేటర్ సింధు తపస్వి, జేఏసీ గౌరవాధ్యక్షులు రమేష్ రాథోడ్, బానోత్ రాములు, సాధులు గణేష్ మహరాజ్, రాములు మహరాజ్, జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధరావత్ కన్షీరామ్, మూడ్ జయరాం, కో-కన్వీనర్లు మాళోత్ శివ, గుగులోత్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవముగా కొనసాగుతున్న శ్రీదేవి వసంతనవరాత్రులు



**పాల్వంచ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో అమ్మవారి "వసంత నవరాత్రోత్సవముల"లో భాగంగా 2వ రోజు వైభవముగా నిర్వహించబడినవి. ఉదయం 5.00 గంటలకు సుప్రభాత సేవ, ప్రాత:కాలర్చన, శ్రీచక్రార్చన, సూర్యనమస్కారములు, మూలమంత్ర అనుష్టానం, చండీనవనతీ పారాయణము, హోమములు, జపములతో పాటు ప్రత్యేకంగా శుక్రవారం సందర్భంగా అమ్మవారికి "పంచామృతాభిషేకం" నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, మధ్యాహ్నం అమ్మవారికి మహానివేదన, అనంతరం 2.30 గంటల నుండి మల్లెపూలతో "లక్షకుసుమార్చన", శ్రీ ల లి తా న వా ౖ న నా వ ం వా వ న వ ు నిర్వహించబడినవి. రాత్రి 7.30 గంటలకు నీరాజన మంత్రపుష్పము అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగాయి.

## పెద్దమ్మగుడి హుండీ ఆదాయం రూ. 42.84 లక్షలు

**పాల్వంచ టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో భక్తులు వేసిన మొక్కులు, కానుకలు గల హుండీలను శుక్రవారం విప్పి లెక్కించారు. 09102025 నుండి 19032026 వరకు 162 రోజులకు గాను మొత్తం రూ. 42,84,648, ఇంగ్లాండ్ 35 పౌండ్స్, 10 యూరో నోటు, కెనడా 50 డాలర్స్ నోటు, బ్యాంక్ ఆఫ్ థాంజనియా 10,000 షిలాంగ్ నోటు, విదేశీ నాణములు 18 వచ్చినవి. అదేవిధముగా హుండీలలోని మిశ్రమ బంగారము, వెండిని మూటకట్టి తిరిగి హుండీలో వేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి, కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి.భేల్సింగ్ పర్యవేక్షణలో నిర్వహించనైనది. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్, అడుసుమిల్లి సాయిబాబా, శ్రీ చెరుకూరి శేఖర్ బాబు, కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్ స్టాఫ్, రూరల్ పోలీస్ స్టేషన్కు చెందిన పోలీసు సిబ్బంది, వివిధ సేవా సంస్థల వారు మొత్తం 100 మంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి??

**- జే.బీ.పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యా రంగానికి 15 శాతం నిధులను బడ్జెట్ లో కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం కేవలం 8.2 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని, ఈ అరకొర నిధులు ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవని విమర్శించారు. 3,24,234 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వైద్య రంగానికి కేవలం 13679 కోట్లను మాత్రమే కేటాయించి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని, జాబ్ క్యాలెండర్ పై ప్రస్తావించలేదని, ఆరు గ్యారంటీ ల అమలు పై బడ్జెట్ లో ఎక్కడ ప్రస్తావన లేదని, ఉద్యోగాలకు సంబంధించిన పీఆర్సీ పై ప్రకటన లేకపోవడం దారుణమన్నారు. రాజీవ్ యువ వికాసానికి పోయిన బడ్జెట్ లో 6 వేల కోట్లు కేటాయించి 6 పైసలు ఖ చేయలేదని దెప్పిపొడిచారు. ఈ బడ్జెట్ అంకెల గారడి తప్ప సామాన్య, పేద ప్రజలకు వొనగురింది ఏమి లేదని విమర్శించారు.

## రంజాన్ పవిత్ర మాసం క్రమశిక్షణ, త్యాగ నిరతికి ప్రతీక

- మత సామరస్యానికి వేదికగా నిలుస్తున్న కొత్తగూడెం ప్రాంతం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, మార్చి 20 ప్రభాతవార్త:**

నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం ఆదర్శనీయమని, పండుగ వేళ పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపడం సంతోషకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ, వన్నందాస్ గడ్డ ఏరియాల్లో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శ్యామల గోపాలం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సహకారంతో సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిరుపేదలకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, మానవతా విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. ఆకలి విలువ తెలిసేలా ఉపవాస దీక్షలు చేస్తూ, సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయడం ఈ పండుగ విశిష్టత అని వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలను ఆదుకోవడానికి శ్యామల గోపాలం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ట్రస్టు, తాండ్ర నారాయణ రావు (టిఎన్ఆర్) ట్రస్టు వంటి సంస్థలు ముందుకు రావడం శుభపరిణామమని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మత సామరస్యాన్ని కాపాడుకుంటూ అందరూ ఐకమత్యంతో మెలిగినప్పుడే బలమైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. నయీమ్ ఖురేషి, షేక్ ఫహీమ్ దాదా, గోపి కృష్ణ, తూముల శ్రీనివాస్, అరుణ, సింగిరాల రమేష్, నగేష్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



# 46 డివిజన్‌లో రంజాన్ తోఫా పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి





**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మార్చి 20:** ఖమ్మం నగరం లో ని 46 వ డివిజన్ జూబ్లీపుర, సారధినగర్ లలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ.. అందించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్పొరేటర్ ముస్లిం కుటుంబాలకు సేమియా ప్యాకెట్లు తదితర సామాగ్రి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారి ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి ,నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు ఎమ్మే రామకృష్ణ, బాల్దె నాగేశ్వరరావు, గోనెల రవిశంకర్, ఎండి మస్తాన్, మీర్జా అజీజుల్లా బేగ్, తుపాకుల మధు, తుల్మా శ్రీనివాస్, రుద్ర సదానందం, చిన్నం నరసయ్య, సెల్వం జ్ఞానేశ్వర్, మీరా సాహెబ్ , నజీర్, గోనెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభించిన కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మార్చి 20:** సొంత ఇల్లు కట్టుకొని దానిలో కుటుంబ సభ్యుల అందరితో కలిసి ఉండాలని తన చిరకాల కోరిక నెరవేర్చినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,కాంగ్రెస్ ప్రభుత్వానికి , స్థానిక కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి ఎస్ కే యాకూబ్ బీ ( వయసు 70 సం ) తెలిపారు . వారు లబ్ధిదారులుగా రావడం ఆ తర్వాత బిల్లులు వెంట వెంటనే పడటం ఎటువంటి ఇబ్బందులు పడకుండా శరవేగంగా ఇల్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా అద్దంకి వారి వీధిలో సొంత జాగా ఉన్న ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో అద్దెకు ఉంటూ ఉన్న తరుణంలో కాంగ్రెస్





ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకొచ్చి పేదింటి సొంతింటి కలను నెరవేర్చడం దానిని మేము రంజాన్ మాసం ఉపవాసాల సమయంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మరో లబ్ధిదారుడు ఎస్ కే షకీల్ , రజియా అన్నారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో శరవేగంగా రోడ్ల విస్తీర్ణ , ఇందిరమ్మ ఇల్లు , డ్రైనేజీ మొదలగు పనులు జరుగుతున్నాయని మన మంత్రి తుమ్మల అంటే అభివృద్ధి అని అన్నారు .

# కేసీఆర్ ప్రభుత్వం లోనే మైనార్టీలకు లబ్ధి

## - ముస్లిం మైనార్టీలకు అండగా పువ్వాడ అజయ్

**గాంధీచౌక్,ప్రభాతవార్త,మార్చి 20 :**

రంజాన్ ఉపవాస పర్వదినం సందర్భంగా 32 వ డివిజన్‌లో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పఠాన్ నన్నే ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు రంజాన్ తోఫా ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బిఆర్ ఎస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ చెర్మన్ గుండాల కృష్ణ ,మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని తోఫా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు షాదీ ముబారక్” పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు. మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు ,ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం



ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు. అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు. అంతేకాకుండా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, నావరపు సతీష్ ,నావరపు ఈశ్వర్ ,కూచిపూడి కిషోర్ ,సురేపెల్లి ఉపేందర్ ,సురేపెల్లి నాగేశ్వరావు ,డోన్ వాన్ శ్రీను ,బిషప్ ,భారత్ ,నరాల సాయి ,ప్రశాంత్ మాజీత్ కమిటీ నెంబర్ గౌస్ ,ఖాజాబీ , శేరీఫా ,ై హిబ్రహీం , నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

# 47 డివిజన్ ఈద్ క తోఫా కిట్లు పంపిణీ

## - ముస్లిం మత పెద్దలు పంపిణీ చేశారు

**ఖమ్మం టౌన్. ప్రభాతవార్త:** మార్చి 20:నేడే పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు శనివారం 47వ డివిజన్ ఈద్ క తోఫో కిట్లను ముస్లిం మత పెద్దల సమక్షంలో మసీదులోపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్. మడవ జానీ. బద్రుల. షేక్ షాకూర్. గోపాల్. మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కొప్పుల కుటుంబానికి సండ్ర పరామర్శ

**పెనుబల్లి,మార్చి20,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గౌరారం కు చెందిన చెందిన కొప్పుల. వెంకటస్వామి అనారోగ్యం తో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర. వెంకట వీరయ్య శుక్రవారం పరామర్శించారు. మండల బారాస నాయకులు కొప్పుల. గోవిందరావు గారి సోదరులు వెంకటస్వామి కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వెంకటస్వామి మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సండ్ర వెంట మండల పార్టీ అధ్యక్షులు కనగాల. వెంకట రావు, మాజీ జెడ్పీటీసీ చెక్కిలాల. మోహన్ రావు, చెక్కిలాల. లక్ష్మణ రావు, బన్నే. వెంకటేశ్వర రావు, చెలికాని. నీలాద్రి బాబు, పసుమర్తి. వెంకటేశ్వరరావు, మందడపు. అశోక్ కుమార్, ఏటుకూరి. చిన్నబాబు, తుమ్మలపల్లి. రమేష్, ఏటుకూరి. వెంకట అప్పారావు, జొన్నలగడ్డ. వెంకటేశ్వర రావు, వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.




# తేజస్వికి డాక్టరేట్

## - తెలంగాణ రచయిత్రుల కథా సాహిత్యం

## - స్త్రీ జీవిత చిత్రణకు డాక్టరేట్

**ఖమ్మం మార్చి 20, ప్రభాతవార్త:**



ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్ ప్రాంతానికి చెందిన పెద్దపల్లి తేజస్వి కి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం లో డాక్టరేట్ ప్రకటించింది. తెలంగాణ రచయిత్రుల కథా సాహిత్యంస్త్రీ జీవిత చిత్రణ అనే అంశంపై డాక్టర్ నాళేశ్వరం శంకరం పర్యవేక్షణలో పిహెచ్.డిలో చేరారు. తేజస్వి రాసిన కథలు, పరిశోధనాత్మక వ్యాసాలు ఇదివరకే వివిధ సాహిత్యలు విశేష ఆదరణ లభించాయి. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణలు కూడా చేశారు. తన తల్లిదండ్రులు యాకయ్య(లేటు)సావిత్రిలు, గురువులు ఉన్నత విద్యలో ప్రోత్సహించారని ఆమె తెలిపారు. పెద్దపల్లి తేజస్వికి తాజాగా డాక్టరేట్ రావడం పట్ల పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, ఆచార్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# ఇందిరా నగర్ పర్ణశాలలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**ప్రభాతవార్త కల్చరల్ విభాగం మార్చి 20:**



శ్రీరామనవమి వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉగాది పండుగ పురస్కరించుకొని నగరంలోని రోటరీ నగర్ పర్ణశాలలో కలశ స్థాపన, పుణ్యావచనం, అంకురార్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.వి నరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామనవమికి పూజ, వడ్ల మొలకలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీరామనవమి, నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేసినట్టు తెలియజేశారు. మార్చి 26 న జరిగే శ్రీరామ నవమి ఉత్సవాలను పర్ణశాలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, అర్చకులు నారాయణ కృష్ణ కిషోర్, కొత్త రవి, ఎర్ర బసవయ్య, శ్రీమతి ఉమా, వైదేహి, అరుణ కుమారి, గురునాథం, ఆలయ సిబ్బంది ఆంజనేయ వరప్రసాద్ భక్త బృందం పాల్గొన్నారు.



## మున్నూరు కాపుల ఐక్యతకు పిలుపు..

**- కౌన్సిలర్లకు సన్మానం**

**ఇల్లందు అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:**

మున్నూరు కాపు కులస్తులందరూ ఐక్యతగా ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘం ఇల్లందు పట్టణ అధ్యక్షుడు పింగళి నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలోని పింగళి హోండా షోరూంలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇల్లందు మున్సిపాలిటీలో 5, 19 వార్డుల్లో విల్లా విజయభారతి శ్రీనివాస్, పింగళి అనూహ్య నరేష్ ఇద్దరు మహిళలు మున్నూరు కాపు సంఘం తరపున కౌన్సిలర్లుగా విజయం సాధించడం అభినందనీయమని తెలిపారు. రాజకీయ పార్టీలు మున్నూరు కాపులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నాయని, పదవుల విషయంలో పక్కన పెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షి స్తూ, ఇల్లందులో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం పలువురు కులస్తులు కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, కటకం పద్మావతి, తోట లలిత శారద, లాయర్ దంతాల ఆనంద్, ఉపాధ్యక్షులు పగడాల చందు, పాలెపు ఆనంద్ తదితరులతో పాటు రాజారి మంజుల, నల్ల శ్రీను, దుర్గారావు, పెద్దినేని హరినాథ్ బాబు, కలవల సుధాకర్, చెట్టి సునీత, రాఘవరపు రాకేష్, ప్రేమ్, గౌతమ్, మాధవ్, నితీష్, బత్తిని సాంబ తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ పర్వదినానికి శుభాకాంక్షలు..

**- ముస్లిం సోదరులకు శాంతి - సమృద్ధి కలగాలి: ఎమ్మెల్యే**

**ఇల్లందు, మార్చి 20, ప్రభాతవార్త:**

ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని ముస్లింలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు మనిషిలో క్రమశిక్షణ, ఆత్మపరిశీలన, ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. పవిత్ర ప్రార్థనల ద్వారా అల్లా దీవెనలు పొందుతూ సమాజానికి సేవ చేయాలనే సందేశాన్ని ఈ పర్వదినం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీకగా నిలుస్తోందని, మత సామరస్యాన్ని కాపాడడంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. రంజాన్ పండుగ స్ఫూర్తితో సమాజంలో సోదరభావం, శాంతి, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు.





## సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ ఠాణు నాయక్

**- లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఠాణు నాయక్ 76 వర్ధంతి**

**టేకులపల్లి మార్చి 20 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఠాణు నాయక్ 76వ వర్ధంతి సందర్భంగా మట్టిలో పుట్టిన నిప్పు ఆరిపోదు ఠాణు నాయక్ త్యాగం ప్రతి గుండెల్లో పోరాట జ్యోతి అవుతుంది కామ్రేడ్ ఠాణు నాయక్ తెలంగాణ ప్రాంతానికి చెందిన గొప్ప రైతాంగ పోరాట యోధుడు. ఆయన జనగామ తాలూకా ప్రాంతంలో జన్మించి, చిన్నప్పటి నుంచే పేదల కష్టాలు, భూస్వాముల దోపిడీని చూసి పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు. నిజాం పాలనలో దేశ్ముఖులు, దొరలు, భూస్వాములు ప్రజలపై అమానుషంగా అణచివేత కొనసాగించిన సమయంలో, ఠాణు నాయక్ రైతులను సంఘటితం చేసి వారి హక్కుల కోసం పోరాటం చేశారు. భూమి కోసం, భుక్తి కోసం ఆయన చేసిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించింది. దొరల గడీలకు ఎదురు నిలబడి, వారి దౌర్జన్యాలను ప్రశ్నించిన ధైర్యవంతుడు ఆయన. ప్రజలలో స్వాభిమానం, పోరాట స్ఫూర్తిని పెంచిన నాయకుడు. 1950 మార్చి 19న మొండ్రాయి గడిలో దొరలు ఆయనను క్రూరంగా హత్య చేశారు. కానీ ఆయన త్యాగం తెలంగాణ పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు భూక్యా లాలు నాయక్, మండలం అధ్యక్షుడు మూడ్ హుస్సేన్ నాయక్, అజ్మీరా రమేష్, బానోత్ బాద్రు నాయక్, దేవా, రాజు, అజమేరా గణేష్, ఇస్లావత్ చందా, తదితరులు పాల్గొన్నారు...



## రంజాన్ పవిత్ర మాసం క్రమశిక్షణ, త్యాగ నిరతికి ప్రతీక

**- మత సామరస్యానికి వేదికగా నిలుస్తున్న కొత్తగూడెం ప్రాంతం**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, మార్చి 20 ప్రభాతవార్త:**




ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ఈద్‌ఉల్‌ఫితర్ పండుగతో ముగిస్తారని అన్నారు. ఈ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సోదర భావాన్ని కలిగియుండి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గత్తం బాలరాజు



**బోనకల్, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీలో మండలంలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గత్తం బాలరాజు ను జిల్లా కమిటీ లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియార్టీకి విధేయతకు పెద్దపీట వేసినట్లు కులమత బేధం లేకుండా అపార కాలం నుండి కాంగ్రెస్ నమ్ముకున్న వ్యక్తులకు న్యాయం చేసినట్లు తెలిపారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కి మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావుకి బోనకల్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు కి పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ కి గత్తం బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా చిన్న బీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గత్తం బాలరాజు ను అభినందించారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## బాలల సదనంలో సంరక్షణ, ఆరోగ్య సేవలు సమగ్రంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- పిల్లలకు మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలి**

**- స్థానిక బాల సదనంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం మార్చి 20, ప్రభాతవార్త :**

ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్‌లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌలిక వసతులు, పడక గదులు, బాత్‌రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చంటి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, చంటి పిల్లలపై నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, భద్రతపై సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారి వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్ట పరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలల సదనాల్లో ఉన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు అమూల్యమైన సంపద అని వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సిబ్బంది ముఖ్య బాధ్యతగా వ్యవరించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికా బద్ధంగా ఉండాలని, సమయానికి వైద్య పరీక్షలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎకో పార్క్ ఏర్పాటుకు నిధులు కేటాయించండి

## మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే జారె వినతి

*అశ్వారావుపేట రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఎకో పార్కు ఏర్పాటుకు నిధులు మంజూరి చేయాలని కోరుతూ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివ ద్ధి, సాంకేతిక శాఖల మంత్రి కొండా సురేఖకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వినతిపత్రం అందజేశారు. హైదరాబాదు పర్యటనలో ఉన్న



ఎమ్మెల్యే జారె మంత్రి కొండా సురేఖ చాంబరులో అమెను కలుసుకొని నూతనంగా ఏర్పాటు అయిన ఇటీవల నూతన మున్సిపాలిటీగా రూపుదిద్దుకుంటున్న అశ్వారావుపేట పట్టణంలో ప్రజలకు ప్రకృతి మధ్య విశ్రాంతి కల్పించేలా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఒక ఆధునిక ఎకో పార్క్ నిర్మాణం అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు పచ్చని వాతావరణం అందించేందుకు ఇటువంటి పార్కులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ ఎకో పార్క్ ద్వారా యువతకు, వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు అవుతుందని, ఉదయాన్నే వాకింగ్, యోగా, వ్యాయామం చేయడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా పార్క్‌ను అభివృద్ధి చేస్తే స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎకో పార్క్‌లో భాగంగా విస్తృతంగా పచ్చదనం పెంపుదల, ఔషధ మొక్కల తోటలు, పిల్లల కోసం ప్రత్యేక ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు, జలాశయాలు, పక్షుల సంరక్షణకు అనుకూలమైన ప్రదేశాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. అలాగే విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన పెంచేలా ప్రత్యేక విద్యా విభాగం ఏర్పాటు చేయాలనేది కూడా ఆయన విజన్‌గా వివరించారు.

# డిసిసి కార్యదర్శులుగా ముగ్గురి నియామకం

*తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త*







డిసిసి కార్యదర్శులుగా తల్లాడ మండలానికి చెందిన ముగ్గురిని నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు నియామక పత్రాలు అందజేశారు. గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యవర్గంలో జిల్లా వ్యాప్తంగా కార్యదర్శులను నియమించిన నేపథ్యంలో వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కాపా సుధాకర్‌ను డిసిసి కార్యదర్శిగా నియమించారు. అలాగే నిన్నటి వరకు సొసైటీ డైరెక్టర్‌గా ఉన్న గోవిందు శ్రీనివాసరావును కూడా డిసిసి కార్యదర్శిగా నియమించారు. అంబేద్కర్‌నగర్ ఉప సర్పంచ్‌గా ఉన్న మర్సకట్ల బాబూరావు కూడా డిసిసి కార్యదర్శి జాబితాలో చోటు లభించింది. డిసిసి జంబో కార్యవర్గంలో సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న తల్లాడ మండలానికి ముగ్గురిని ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# దమ్మపేటలో రోడ్డుకి ఇరువైపులా పిచ్చిమొక్కల తొలగింపు

## పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

*దమ్మపేట, మార్చి 20 ప్రభాతవార్త:*

దమ్మపేట ప్రధాన రహదారి మందలపల్లి పాల్వంచ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను డోజర్ సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి అనంత కుమార్ మాట్లాడుతూ రోడ్లపై





వాహన రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని పిర్యాదులు అందడంతో పాటు, ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ చేసే ప్రజల భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించే ఉద్దేశ్యంతో కార్యక్రమం చేపట్టామన్నారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపార నిర్వాహకులకు రోడ్డు ప్రక్కన చెత్త, గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్ వేయకుండా చర్యలు తీసుకోవాలని అని తెలియజేశారు. తదనంతరం శివాలయం పేరంటాల చెరువు మధ్య గల రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

## జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు

*తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త*

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు సూచించారు. మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ సమక్షంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి గుర్తింపు మహాక్యాంప్‌లో సుబ్బారావు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని, ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో క్షయ నిర్ధారణ క్యాంప్‌లు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ వై. సురేష్, ఎఎన్ఎంలు, జ్యోతి, త్రివేణి, టెక్నీషియన్ కనకరావు, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్.

*దమ్మపేట రూరల్ మార్చ్ 20 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 3వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పత్రిక ప్రకటనలో విమర్శించినారు. సభలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో హామీలను, వాగ్దానాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం



విఫలమైందని అన్నారు, కళ్యాణలక్ష్మి పథకం ద్వారా తులం బంగారం, రెండు లక్షల ఉద్యోగాలు, మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇస్తానన్న రూ : 2500/లు చెప్పిన ఎన్నో హామీలు ఏమయ్యాయన్నారు. బీసీ సంక్షేమానికి కేటాయించిన రూ. 20,000/కోట్ల నిధులపై స్పష్టత లేదని, బీసీల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని, గత బడ్జెట్లో నిధులు కేటాయించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని పథకాలకు ఈ బడ్జెట్లో మళ్లీ నిధులు కేటాయిస్తే ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి గత బడ్జెట్లో రూ. 6 వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి కూడా గత రెండు బడ్జెట్లలో నిధులు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. ఇప్పుడు ఈ బడ్జెట్లో మళ్లీ ఆ పథకాలకు నిధులు కేటాయించి ప్రజలకు అంకెల గారడీ చూపించారు, మొత్తానికి ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్ అన్నారు. క్లుప్తంగా చెప్పాలంటే, ఎన్నికల హామీలను నెరవేర్చని బడ్జెట్‌గా, నిరుద్యోగులు, రైతులు, పేదలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# విగ్రహ ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న మెచ్చా

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మద్దికొండ గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో అశ్వారావుపేట



నియోజకవర్గ బిఆరఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మెచ్చా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగ శేష పద్మ, చంద్రమోహన్, తాటి కన్నారావు, మొడియం వెంకటేష్, ముత్యాలరావు, తాటి నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల లో డ్రైనేజీలలో చెత్త చెదారం తొలగింపు

*కామేపల్లి, మార్చి 20ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో శుక్రవారం



డ్రైనేజీలలో శుభ్రత కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలలో ఉన్న చెత్తా, చెదారాన్ని తొలగించి వారు శుభ్రపరి చారు. స్వచ్ఛత ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పి. అనురాధ, పం చాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కామేపల్లి లో విజయవంతంగా బహిరంగ సిలువ మార్గం

## ఉపవాసాలతో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

## జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలి

## ఫాదర్ ప్రవీణ్ పిలుపు

కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

కామేపల్లి లో బహిరంగ సిలువ మార్గం కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే రాకను పురస్క రించుకొని కారేపల్లి విచారణ గురువులు ఫాదర్ జి.ప్రవీణ్ ఆధ్వర్యంలో కామేపల్లి ఆర్ సి ఎం సంఘస్తులు పంతులు శీలపాక వీరభద్రం సారధ్యంలో ఉపవాసాలతో సిలువ మార్గం ను విజయవంతంగా నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం బహిరంగ సిలువ మార్గం ను ఫాదర్ ప్రవీణ్ ప్రారంభించారు. చర్చి నుండి ఆరంభమైన సిలువ యాత్ర గ్రామ పురవీధుల్లో ఏర్పా టు చేసిన ప్రత్యేక స్థావరాలు మీదుగా ప్ర త్యేక ప్రార్థనలతో తిరిగి చర్చి వరకు చేరు కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ ప్రవీణ్ బహిరంగ సిలువ మార్గం ప్రాధా న్యతను వివరించారు. క్రీస్తు సందేశాన్ని చాటి చెప్పారు. ప్రభు బోధనలకు అనుగు ణంగా క్రైస్తవ సోదరులు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. శాంతి, సమాధానము, ఆత్మీయ అనురాగాలతో జీవించాలని కోరారు. సత్ప్రవర్తనతో మెలగాలని, ఆధ్యా త్మిక జీవనం ను అలవర్చుకోవాలని కోరా రు. జీసస్ సందేశాలు చాటుతూ రక్షకుని గీతాలు ఆలపిస్తూ సిలువ యాత్రను నిర్వహించడం జరిగింది. గత ఏడాది కంటే ఈ ఏడాది ఘనంగా యాత్రను నిర్వహించడం జరిగింది. ఈ సిలువ మార్గం కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభద్రం, క్రైస్తవ సోదరులు శీలపాక మ హేష్, శీలపాక శేషయ్య, చిప్పలపల్లి పుల్ల య్య, చిప్పలపల్లి వెంకటేశ్వర్లు, చిలుముల ఆనందరావు, సిలువ రాజు, మార్కపుడి రాంబాబు, బుట్టి నాగరాజు, బుట్టి గోపి, మాగంటి సందీప్, మాగంటి బిక్షం, చిప్పలపల్లి యేసు పాదం, నాగరాజు, ప్రవీణ్, మాగంటి నాగమణి, బుట్టి సుధాకర్, మాధవి, సునీత, ఉపేంద్రమ్మ, రీనా, స్వరూప, రాంబాయమ్మ, ఆరోగ్యమ్మ, సత్యవతి, సుజాత, భాగ్యమ్మ, కలమ్మ, నాగలక్ష్మి ్మ, మార్క్, సింగు, శ్రీకాంత్, నిరీష, కీర్తి, ప్రియాంక, మంగతాయి, కురపమ్మ, సైదమ్మ, కారేపల్లి విచారణ పరిధిలోని క్రైస్తవ సోదరులు, సిస్టర్లు, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య తదితరులు పాల్గొన్నా రు.





# ముచ్చటగా మూడోసారి వాయిదా

## పడిపండితాపురం పశువుల సంత వేలం

కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచా యతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట ముచ్చటగా మూడోసారి శుక్రవారం వాయి దా పడింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన కనీస మద్దతు ధర రాకపో వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పం చ్ దారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మే కల మల్లి కార్జున్ రావు, కార్యదర్శి జి. శం కర్ తెలిపారు. ఆశించిన స్థాయిలో మద్ద తు ధర రాకపోవడంతో వేలం ప్రక్రియ వాయిదా పడుతోందన్నారు. పంచాయతీ పాలకవర్గం సమావేశమై తగిన నిర్ణయంతీసుకున్న తర్వాత తిరిగి వేలం నిర్వహి స్తామని తెలిపారు. ఆ తేదీని అధికారి కంగా వెల్లడించడం జరుగుతుందని వారు తెలిపారు.



# రాష్ట్ర సమాచార హ క్కు చట్టం కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా పూజలు.

ఏన్కూరు, మార్చి 20, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని రేపల్లెవాడ.. నాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి.. పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిష నర్ పీ.వీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం అర్చకులు శ్రీనివాస చార్యులు పీ.వీ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. స్వామివారి దేవాలయ ప రిసర ప్రాంతాలను పీ.వీ శ్రీనివాసరావు పరిశీలించారు. అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం విశిష్టతను గురించి మరియు అభివృద్ధి కార్యక్రమాలపై క మిషనర్ పీ.వీ శ్రీనివాసరావు దేవాలయం అధికారులను స్వయంగా అడిగి తె లుసుకున్నారు. ఈ సందర్భముగా ప్రముఖ కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాస్ రెడ్డి తన సొంత డబ్బులతో సుమారు ఏడు కోట్లు రూపాయలను ఖర్చు చేసి స్వా మివారి దేవాలయం అభివృద్ధికి పాటు పడుతున్నట్లు ఆలయ అధికారులు కమిషనర్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రాష్ట్ర సమా చార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాసరావు వెంటనే మొగిలి శ్రీనివాస్ రెడ్డి కి స్వయంగా ఫోన్ చేసి ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు. మీకు ఎల్లప్పు డూ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎప్పుడు ఎల్ల వేళలా ఉంటాయని ఆయన దీవించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హను మంతరావుకు కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు స్వయంగా ఫోన్ చేసి నాచారం గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ అద్భుత వెంకటేశ్వరస్వామి వారి దేవాల యం విశిష్టతను..దేవాలయం అభివృద్ధికి పాటు పడుతున్న కాంట్రాక్టర్ మొ గిలి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కృషిని హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్లి వివ రించారు. ముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖ మంత్రి..జిల్లా మంత్రుల దృష్టికి కూడా శ్రీ అద్భుత వెంకటేశ్వరస్వామి దేవాలయం విశిష్టతను తీసుకె ళ్తానని..స్వామివారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు తెలిపారు.



# గురుకుల పాఠశాలలకు మరియు ప్రజలకుగ్యాస్ కొరత లేకుండా చూడాలి

## వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్.

వైరా రూరల్ మార్చ్ 20 ప్రభాతవార్త

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామం వద్ద ఉన్న ఇండియన్ గ్యాస్ గోడౌన్ వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ స్థానిక వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సూచన మేరకు సందర్శించి వైరా మండల ప్రజలకు మరియు వైరా మున్సిపాలిటీలోని ప్రజలకు గ్యాస్ సప్లై చేయటంలో జరుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా వైరా మండలంలోని మరియు మున్సిపాలిటీలోని గురుకుల పాఠశాల అయిన టి ఎస్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల రెబ్బవరం నందుగల ఉన్న గురుకుల పాఠశాలలకు కచ్చితంగా గ్యాస్ సప్లై అందించాలని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలిగించకూడదని స్థానిక కళాశాలల ప్రధానోపాధ్యాయులు స్థానిక శాసనసభ్యులకు కోరగా వారి సూచన మేరకు గ్యాస్ గోడౌన్ సందర్శించి అక్కడ పనిచేస్తున్న అధికారులకు గ్యాస్ కొరత లేకుండా చూడాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి తెలియజేశారు అదేవిధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని మరియు వైరా మండల ప్రజలు కూడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ అప్లై చేయాలని ఆయన వారికి సూచించారు






# కోట మైసమ్మ ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక హోమాలు పూజలుదాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం

కారేపల్లి మార్చి 20ప్రభాతవార్త

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గలకోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం పవిత్ర బ్రహ్మోత్స వాల ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ వేద పండితులు కొనమంచలి ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో మొదటిరోజు అమ్మవారికి గణపతి పూజ పుణ్యా వచనం పంచగవ్య ప్రాసనమహా మృత్యుంజయ అమృత పాశుపతం హోమం నిర్వహించారు. ఈ పూజలలో ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామా రావు విజయలక్ష్మి ్మ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్స వాలను తిలకించటానికి సమీప గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు .అదేవిధంగా దేవస్థానం నందు మొదటి రోజు అన్నదాన కార్యక్ర మాన్ని సుమారు వెయ్యి మంది భక్తులు అన్న ప్రసాద కార్యక్రమములో పాల్గొన్నారు. మొదటిరోజు అన్నప్రసాద కార్యక్రమానికి దాతలుగా డాక్టర్ రవి డాక్టర్ కల్పన రావు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఇల్లెందు కాకతీయ స్కూల్స్ ఇల్లందు దండ రామచందర్ కార్యక్రమ కన్వీనర్ గా తాటిపల్లి సుబ్బారావు ఏలుగురు మధుబాబు సైఫా రాజశేఖర్ గందే సురేష్ చందా చక్రధర్ నూక ఆనందరావు అరవపల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చుకల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

## ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకలు కీలక పాత్ర

కారేపల్లి మార్చి 20 ప్రభాతవార్త

ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకలు కీలక పాత్ర వహిస్తున్నాయని వాటి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అటవీ అధికారులు అన్నారు. ప్రపంచ పిచ్చుకల దినోత్స వం పురస్కరించుకొని గురువారం కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది "పిచ్చుకలకు అనుకూలమైన నగరాలు సమాజాలను సృష్టించడం" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ శాఖఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.ఎపాఫ్రోడిటస్ అధికారులు మాట్లాడుతూ.. ప్రస్తుతం అంతరించిపోతున్న పక్షి జాతులలో పిచ్చుకలు ప్రధానమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకల పాత్ర కీలకమని, వాటిని సంరక్షి ంచుకోవాల్సి న బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తు చేశారు. పిచ్చుకలను కాపాడుకోవడం ద్వారానే మనం పర్యావరణాన్ని, భావితరాల మనుగడను కాపాడుకోగలమని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా పిచ్చుకల దాహాన్ని, ఆకలిని తీర్చడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి బయట, డాబాల పైన చిన్న పాత్రలలో నీటిని, చిరుధాన్యాలను ఉంచాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేస్తుందన్నారు మన చుట్టూ ఉన్న పిచ్చుకలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా వాటి జీవనానికి అండగా నిలవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి చక్రవర్తి, పి కిషోర్ కుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఉష, పద్మ ,సైదా ,గాంధీ , పుష్పలత ,నాగరాజు, శ్రీకాంత్, రమేష్ , చందర్ , సిద్ధ రావు, కవిత తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో నకిలీ వరి విత్తనాలు కలకలం...

**- 400 ఎకరాల్లో నష్టపోయిన రైతులు..**

**- వెంకటరమణ సీడ్స్ షాప్ ముందు రైతులు ధర్నా...**

**సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త:**






రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, విక్రయించాలని ఈ విషయంలో నకిలీలకు పాల్పడ్డ, కంపెనీలకు, దుకాణ డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం పకడ్బందీ గా ఓపక్క హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ మరోపక్క రైతులు మోసాలకు గురికాక తప్పడం లేదు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లోని వెంకటరమణ సీడ్స్ దుకాణంలోని శ్రీరామ సీడ్స్ డీలర్ కడవకొల్లు ప్రసాద్ ఆర్ ఎన్ ఆర్ 15048 ( తెలంగాణ సోనారకం) రకం విత్తనాన్ని దాదాపు 60 మంది పైగా రైతులకు విత్తనాన్ని విక్రయించగా 400 ఎకరాల్లో వరి సాగు చేయగా కోతదశకు వచ్చేటప్పటికి 60 శాతంపైగా తాలు కంకులు రావడంతో గమనించిన రైతులు నకిలీ వరి విత్తనం వేసి మోసపోయామని రైతులు లబోదిబోమంటూ రోడ్డెక్కారు. సత్తుపల్లి మండలం గౌరు గూడెం, సిద్ధారం, రేజర్ల, ఏంసూరు మండలం భీమవరం, తదితర గ్రామాలకు చెందిన రైతులు గత ఏడాది నవంబర్లో శ్రీరామ సీడ్స్ డీలర్ ప్రసాద్ వద్ద ఆర్ఎన్ఆర్, 15048 రకం విత్తనం 20 కేజీల బ్యాగు రూ1300 రూపాయలు చొప్పున దాదాపు 60 మంది రైతులు పైగా కొనుగోలు చేసి సాగు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ విత్తనం ఎకరానికి 60బస్తాలు చొప్పున దిగుబడి వస్తుందని రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసి డీలర్ ఈ విత్తనాన్ని అంటగట్టాడని రైతుల ఆరోపిస్తున్నారు. పంట వారం రోజులలో చేతికి వచ్చే టైంలో తీర తాలుకంకులతో ఉండటం చూసి చివరకి ఎకరానికి 15 బస్తాలు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిచివరికి తాము ఈ నకిలీ విత్తనం వల్లమోసపోయామని గుర్తించి, డీలర్ని నిలదీయగా నిరక్ష ్యంగా సమాధానం చెప్పేవాడని, అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు దృష్టికి కూడా తీసుకెళ్లామని, చేసేదిలేక శుక్రవారం సత్తుపల్లి లోని విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ అయిన వెంకటరమణ సీడ్ షాప్ వద్ద రైతులు తాలు వరి కంకులు చేతబట్టి వినూత్న రీతిలో ధర్నాకు దిగటం జరిగిందని మందపాటి ముత్తారెడ్డి, మోరంపూడి ప్రసాద్, నాగిరెడ్డి, దేవదాస్, శ్రీనివాస్ తదితర రైతులు వాపోయారు. డీలరు అధిక దిగుబడులు వస్తాయని మోసపు మాటలు చెప్పి అంటగట్టిన ఈ విత్తనం వల్లతమకు జరిగిన లక్షలాది రూపాయలనష్టాన్ని ఉన్నతాధికారులు విచారణ జరిపి సీడ్ కంపెనీపై, విత్తన డీలర్ల పై తగిన చర్యలు తీసుకోవాలని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ ఐపీఎస్ కు రైతులు లిఖితపూర్వకంగా తమకు జరిగిన నష్టాన్ని వినతి పత్రం ద్వారా అందించారు.

**- ఏడిఏ వివరణ....**

మండలంలోని పైన తెలిపిన గ్రామాలకు చెందిన రైతులు ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా) రకం విత్తనాలు తీసుకొని సాగు చేసి నష్టం జరిగిందని తమ దృష్టికి తీసుకురావడంతో వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ఆయా ప్రదేశంలోని వరి పంటను పరిశీలించామని ఈ విత్తనం, నకిలీయా కాదా అనే విషయం గురించి శాస్త్రవేత్తలు దృష్టికి పంపించామని సోమవారం వచ్చి వారు పూర్తిగా వరి పంటలను పరిశీలిస్తారని ఏడీఏ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రభాతవార్తకు చెప్పారు.

**- విత్తన డీలర్..**

సత్తుపల్లి మండలంలోని గౌరు గూడెం, రేజర్ల, సిద్ధారం, భీమవరం గ్రామాలకు చెందిన రైతులకు 1650 బ్యాగులు, ఒక్కో బ్యాగు 20 కేజీల ది 1300 రూపాయలు చొప్పున రైతులకు విక్రయించటం జరిగిందని సత్తుపల్లి శ్రీరామ సీడ్స్ డీలర్ కడవకొల్లు ప్రసాదు చెప్పారు. గతంలో ఈ విత్తనం ఎకరానికి 40 బస్తాలు చొప్పున దిగుబడి వచ్చిందని ఈ సంవత్సరం ఇలా ఎందుకు అయిందో తెలియట్లేదని తాము కూడా ఈ విత్తనం తయారుచేసిన కంపెనీ కర్నూలు వారికి తెలియజేయడం జరిగిందని డీలర్ చెప్పాడు.




# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి**

**కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త:**



దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న మా కుటుంబానికి తగిన గుర్తింపునిస్తూ, నాకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు పార్టీ అగ్రనాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా నా నియామకానికి సహకరించి, నాపై నమ్మకం ఉంచిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు మల్లు భట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి కి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ లకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నాయకుల మార్గదర్శకత్వంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి నా సాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా శీలం తెలిపారు.

# అన్ని వర్గాలకు మేలు జరిగే బడ్జెట్...

**- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి...**

**సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క శుక్రవారం ప్రవేశపెట్టిన 2026 - 27 సంవత్సరానికి రూ.3, కోట్ల 24, వేల 234 రూపాయల బడ్జెట్ను ప్రవేశపెట్టడం అన్ని వర్గాల ప్రజలకు బంగారు బడ్జెట్గా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అభివర్ణించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాలోచనలతో అన్ని వర్గాల ప్రజల అవసరాలు కోసం ప్రవేశపెట్టిన ఇలాంటి ఈ బడ్జెట్ గతంలో ఎప్పుడు ప్రవేశ పెట్టలేదని ఎమ్మెల్యే అన్నారు. విద్యా శాఖ: రూ.26,674 కోట్లు.విద్యుత్ శాఖ: రూ.21,285 కోట్లు. వైద్య, ఆరోగ్య శాఖ: రూ.13,679 కోట్లు.ఎస్సీ (ఎస్సీ) సంక్షేమం, రూ.11,784 కోట్లు. ఎస్టీ (ఎస్టి) సంక్షేమం: రూ.7,937 కోట్లు. గృహ నిర్మాణ శాఖ: రూ.7,430 కోట్లు. రాజీవ్ యువ వికాసం: రూ.6,000 కోట్లు. బీసీ (బిసి) సంక్షేమం: రూ.3,769 కోట్లు. కుటుంబం మహిళా శిశు సంక్షేమ శాఖ: రూ.3,143 కోట్లు. పశుసంవర్ధక శాఖ: రూ.1,529 కోట్లు. కార్మిక శాఖ: రూ.998 కోట్లు. చొప్పున అన్ని వర్గాలు కేటగిరాలకు సము చిత స్థానం నిధులు కేటాయించి బడ్జెట్ ప్రవేశపెట్టడం పట్ల చాలా సంతోషంతో దగ్గ విషయం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పేర్కొన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు...

**సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త :**



ముస్లిం సోదర సోదరీ మనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమారులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజులపాటు కఠినమైన ఉపవాస దీక్ష చేసిన ముస్లిం సోదర సోదరీమణులు ఈ పండగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండగ ప్రత్యేకంగా నిలుస్తుందని, మనుషుల మధ్య సామరస్యం, ఐకమత్యం, సోదర భావం స్ఫూర్తితో ఘనంగా జరుపుకునే ఈ రంజాన్ పండగ ప్రత్యేకమైనదని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందు, డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ల తెలిపారు.

# ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

**కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటూ, వాటిని నెరవేర్చే దిశగా ప్రస్తుత బడ్జెట్లో తగిన ప్రస్తావన చేసి, అనుగుణంగా నిధులు కేటాయించి న్యాయం చేయాలని కల్లూరు మున్సిపాలిటీకి చెందిన తెలంగాణ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా ఉద్యమకారులకు గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు.ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇండ్లు నిర్మాణం వంటి అంశాలపై సానుకూలంగా స్పందించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. జిల్లావారీగా అర్హులైన ఉద్యమకారులను గుర్తించి, వారికి ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణంలో సహాయం అందించాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అయితే ఈ హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రస్తుత బడ్జెట్లో స్పష్టమైన నిధులు కేటాయించి అమలు చేయాలని ఉద్యమకారులు కోరారు. ప్రత్యేక విధానంతో ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దోమతొట్టి పకీర్, ఉబ్బన కరుణాకర్, కర్నాటి అప్పిరెడ్డి, షేక్ హబీబ్, ఎండి అయూబ్, పెద్దబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధికి శిక్షణ

**కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక సాధికారతకు, గ్రామీణ పేదరిక నిర్మూలనకు స్వయం సహాయక సంఘ సభ్యుల బృందాల పనులను మెరుగుపరచడం, ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం గ్రామస్థాయిలలో మహిళలకు ప్రాధికారిత కల్పించడం, స్వయం సహాయక సంఘాల సభ్యులు అభివృద్ధికి గ్రామ సమైక్యలు అభివృద్ధికి, ఆదాయాలను పెంచి, ఖర్చులను తగ్గించడం, ఆర్థిక సామర్థ్యాలను పెంచడం, అప్పులు, పొదుపులు, చెల్లింపులు మహిళలు ఆర్థికంగా బలపడడానికి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఏపిఎం అశోక రాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంజి జనార్ధన్, సిసిలు, గ్రామ సమాఖ్యలు, వివో ఏలు పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకం కు రైతులు దరఖాస్తు చేసుకోండి

**- పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి**

**పెనుబల్లి, మార్చి 20, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కు రైతులు దరఖాస్తు చేసుకోవాలని పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు 369 గా సిసిఎల్ ఏ నుండి 28.02.2026 వరకు వచ్చిన రైతులు అర్హులు అన్నారు. వీరు వీరి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, వాడుక లో ఉన్న జాతీయ బ్యాంకు పాస్ పుస్తకం మొదటి పేజీ జిరాక్స్ లు దరఖాస్తుకు జతపరచాలని, దరఖాస్తును మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి 25.03.2026 సాయంత్రం 5 గంటలలోపు అందించాలని వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు

## విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలి

*నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:*

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులువిద్యాబోధన చేయాలని నేలకొండపల్లి ఎంఈవో బి.చలపతిరావువెల్లడించారు. పాఠశాలలో విద్యార్థుల



సంఖ్య పెంచాలని అన్నారు. శుక్రవారంమంగాపురంతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంగాపురం తండా సర్పంచ్ ధీరావత్ అశోకరాణి, ఉపసర్పంచ్ డి.నాగరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధీరావత్ రాధాకృష్ణ మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు వెంగళరావు, ఉపేందర్, దశావత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**కాళోజీ పురస్కార గ్రహీత డాక్టర్ రావులపాటి సీతారాం వెల్లడి**

*నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:*

విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రజాకవి కాళోజీ నారాయణరావు పురస్కార గ్రహీత, ఎస్సార్ అండ్ బిజిఎన్నార్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగ విశ్రాంత అధ్యాపకులు, కవి, విమర్శకులు డాక్టర్ రావులపాటి సీతారాం వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి గువ్వలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ సేవా పథకం యొక్క ఆవిర్భావం,




ఆవశ్యకత నేటి ఆధునిక సమాజంలో విద్యార్థుల విలువల గురించి ఆయన చెప్పారు. విద్యార్థులు సామాజిక సేవలో బాధ్యతగా ప్రవర్తించినప్పుడే నాయకత్వ లక్షణాలు వస్తాయన్నారు. యువత సామాజిక స్పృహతో పని చేస్తే సమాజంలో మార్పును తీసుకురావచ్చన్నారు. సమాజంలో నిజమైన గుర్తింపు నిస్వార్థ సేవ ద్వారానే లభిస్తుందని చెప్పారు. అంతకు ముందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామం లోని వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ప్లాస్టిక్, చెత్తను శుభ్రం చేసి శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ కె.ఎస్.రామారావు, గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ రావెళ్ల జ్యోతి, నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వెంకటేశ్వర రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పక్షి జాతులను రక్షించుకుందాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

**నేషనల్ గ్రీన్ కాప్స్ జిల్లా కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు వెల్లడి**

*నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:*

అంతరించిపోతున్న పక్షజాతుల్ని రక్షించుకుని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఎంతో ఉందని నేషనల్ గ్రీన్ కాప్స్ జిల్లా కోఆర్డినేటర్, ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఇనుముల వెంకటేశ్వర్లు వెల్లడించారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారంఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వరల్డ్ స్పారో డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు లిస్ట్ మేకింగ్ వర్క్ షాప్, పేపర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పిచ్చుక గూడులు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఇనుముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిచ్చుకల ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రుక్మిణి, వెంకన్న, నాగుల మీరా, శైలజ, తారాబేగం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ముమ్మరంగా వ్యాధినిరోధక టీకాల పంపిణీ

**మండల పశువైద్యాధికారి నీలకాంత్**

*కూసుమంచి, మార్చి 20 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మండలవ్యాప్తంగా పశువులకు వ్యాధినిరోధక టీకాల పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి నీలకాంత్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యాధినిరోధకటీకాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ తెల్లమేకల భవిత, ఉపసర్పంచ్ తోటకూరి క్రుష్ణారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ




రైతులు ప్రభుత్వం నుంచి పశువులకు అందించే వ్యాధినిరోధక టీకాలు సద్వినియోగం చేసుకుని, మండల పశువైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ వ్యాధినిరోధక టీకాలు ముందస్తుగా వేయించడం వల్ల పశువులకు సీజనల్ గా వ్యాపించే వ్యాధులు రాకుండా నిరోధించవచ్చన్నారు. అందుకోసమే పశువైద్య సిబ్బంది సూచనలు తూచాతప్పకుండా పాటించి రైతులు ముందస్తుగా రోగాలనివారణ టీకాలు తమ పశువులకు వేయించాలని కోరారు. అనంతరం వైద్యాధికారి నీలకాంత్ మాట్లాడుతూ రైతులు సకాలంలో వైద్యసిబ్బందికి సహకరించి పశువుల ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలని కోరారు. ఈ క్యాంపులో 50మంది రైతులకు చెందిన 198తెల్లజాతి పశువులకు, 494నల్ల జాతి పశువులకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి నీలకాంత్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నీలకాంత్, కే స్వరూప (జక్కేపల్లి జేవీవో), పీ శ్రీనివాసరావు (పాలేరు ఎల్ఎస్ఏ), సీహెచ్. మాధవ్ (సీవోఎస్) ఇతర పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పీ. గోపి (పెరికాసింగారం జీఎంసీ), బీ. భాస్కర్ రెడ్డి (మల్లాయిగూడెం జీఎంసీ) కే.లక్ష్మా రెడ్డి(నాయకన్ గూడెం జీఎంసీ) పాల్గొన్నారు.

## ఎద్దుకు దిగ్విజయంగా రిల్ల శస్త్రచికిత్స..

**విజయవంతం చేసిన మధిర ఏడీ డాక్టర్ పండరీబాబు**

*కూసుమంచి, మార్చి 20 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల పశువైద్యశాలలో ఓ ఎద్దుకు రిల్ల (మందగుబులు) శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తిచేసినట్లు మండలపశువైద్యాధికారి నీలకాంత్ తెలిపారు. ఈ శస్త్రచికిత్స మధిర ఏడీ (ఏహెచ్) వీహెచ్ఎం డాక్టర్ ఎస్ పండరీబాబు హాజరై పూర్తి చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామానికి చెందిన రైతు భూక్యా శంకర్ ఎద్దు రిల్ల వ్యాధితో బాధపడుతుండగా కూసుమంచి పశువైద్యశాలకు శుక్రవారం తీసుకుని వచ్చాడు. పరిశీలించిన వైద్యాధికారి నీలకాంత్ ఎద్దుకు శస్త్రచికిత్సే మార్గం అని తేల్చి, అందుకు మధిరనుంచి ప్రత్యేక వైద్యాధికారిని పిలిపించి ఆసుపత్రి ఆవరణంలోనే గంటపాటు శ్రమించి చికిత్స పూర్తిచేసినట్లు తెలిపారు. ఖమ్మం ప్రధానవైద్యశాలకు వెళ్లకుండానే కూసుమంచి వైద్యశాలలోనే ఆపరేషన్ పూర్తిచేయడంతో రైతు ఆనందం వ్యక్తంచేశాడు. ఈ కార్యక్రమంలో ఏడీ పండరీబాబుతో పాటు, మండలవైద్యాధికారి నీలకాంత్, సిబ్బంది స్వప్న, సహాయకునిగా వినోద్ తదితరులు పాల్గొన్నారు.






## వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి అగ్రహారం లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

**ప్రారంభించిన చైర్మన్ కే ప్రతాపరెడ్డిరీజనల్ మేనేజర్ ప్రసన్నకుమార్**

**డ్వాక్రా మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేసిన గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాపరెడ్డి**

*వైరా టౌన్ మార్చి 20 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ ను సంస్థ చైర్మన్ కే ప్రతాపరెడ్డి రీజనల్ మేనేజర్ ప్రసన్నకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళా సంఘాలకు రైతులకు ఐదు కోట్ల రూపాయల విలువైన రుణాలు పంపిణీ చేశారు. ముందుగా



బ్యాంకు ప్రారంభ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాపరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు మహిళా సంఘాలకు రుణాలు అందజేసి ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. బ్యాంకు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని లాభాలు గడించాలని కోరారు. మహిళా సంఘాలకు రైతులకు గృహ నిర్మాణాలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తుందని తెలిపారు.పిక్స్డ్ డిపాజిట్ చేసేవారికి అన్ని బ్యాంకులు కంటే ఎక్కువ వడ్డీని అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో 933 తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖలు కలిగి 80. వేల కోట్ల టర్నోవర్ తో లావాదేవీలు నడుస్తున్నాయని తెలిపారు. చిరు వ్యాపారుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ బ్యాంకులను నూతన టెక్నాలజీతో ఆధునికరిస్తున్నామని ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోరీజనల్ మేనేజర్ ఏ ప్రసన్నకుమార్, చీఫ్ మేనేజర్ పి సూరి రెడ్డి, సీనియర్ మేనేజర్ ప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, హబ్ మేనేజర్ సంపత్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి ప్రత్యేక రైలు నడపాలి

**సామాజిక కార్యకర్త ఇందుర్తి**

*కారేపల్లి: మార్చి 20 ప్రభాతవార్త*

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం లో ఈనెల 27వ తేదీన జరగనున్న శ్రీరామనవమి వేడుకలకుఈ ప్రాంత ప్రజలు భద్రాచలం వెళ్లేందుకు వీలుగా ప్రత్యేక రైళ్లను నడపాలని కారేపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి అన్నారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూభద్రాచలం పట్టణానికి సమీపంలో కొత్తగూడెం కేంద్రంగా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఉన్నందున ప్రత్యేక రైళ్లను నడిపితే భక్తులకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ మహోత్సవాలకు ప్రత్యేకంగా రైళ్ళను నడపాల్సిన రైల్వే శాఖ స్పందించకపోవడం శోచనీయమన్నారు . ప్రతి సంవత్సరం వేడుకలకుహాజరయ్యే లక్షలాదిమంది భక్తులు రోడ్డు మార్గంగానే భద్రాచలం ప్రయాణిస్తూ ఉంటారు.సికింద్రాబాద్ భద్రాచలం రోడ్ విశాఖపట్నంభద్రాచలం రోడ్డు తిరుపతిభద్రాచలం రోడ్డు బల్లార్షాభద్రాచలం రోడ్డు మధ్య వయా డోర్నకల్ జంక్షన్ కారేపల్లి జంక్షన్ ల



మీదుగా ఈ వారం రోజులపాటు ప్రత్యేక రైళ్ళను నడిపితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు.ఈ సంవత్సరం రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భద్రాచలంలో ఈనెల 27వ తేదీన జరిగే శ్రీరామనవమి28వ తేదీ జరిగే శ్రీరామచంద్రుని పట్టాభిషేక వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సత్తుపల్లిలో నకిలీ వరి విత్తనాల..

# కలకలం


## 400 ఎకరాల్లో నష్టపోయిన రైతులు



### వెంకటరమణ సీడ్స్ షాప్ ముందు రైతులు ధర్నా....

**సత్తుపల్లి మార్చి 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, విక్రయించాలని ఈ విషయంలో నకిలీలకు పాల్పడ్డ, కంపెనీలకు, దుకాణ డీలర్ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం పకడ్బందీ గా ఒకపక్క హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ మరోపక్క రైతులు మోసాలకు గురికాక తప్పడం లేదు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లోని వెంకట రమణ సీడ్స్ దుకాణంలోని శ్రీరామ సీడ్స్ డీలర్ కడవ కొల్లు ప్రసాద్ ఆర్ ఎన్ ఆర్ 15048 ( తెలంగాణ సోనారకం) రకం విత్తనాన్ని దాదాపు 60 మంది పైగా రైతులకు విత్తనాన్ని విక్రయించగా 400 ఎకరాల్లో వరి సాగు చేయగా కోతదశకు వచ్చేటప్పటికి 60 శాతంపైగా తాలు కంకులు రావడంతో గమనించిన రైతులు నకిలీ వరి విత్తనం వేసి మోసపోయామని రైతులు లబోదిబోమంటూ రోడ్డెక్కారు. సత్తుపల్లి మండలం గౌరు గూడెం, సిద్ధారం, రేజర్ల, ఏంసూరు మండలం భీమవరం, తదితర గ్రామాలకు చెందిన రైతులు గత ఏడాది నవంబర్లో శ్రీరామ సీడ్స్ డీలర్ ప్రసాద్ వద్ద ఆర్ఎన్ఆర్, 15048 రకం విత్తనం 20 కేజీల బ్యాగు రూ1300 రూపాయలు చొప్పున దాదాపు 60 మంది రైతులు పైగా కొనుగోలు చేసి సాగు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ విత్తనం ఎకరానికి 60 బస్తాలు చొప్పున దిగుబడి వస్తుందని రైతులకు మాయ మాటలు చెప్పి మోసం చేసి డీలర్ ఈ విత్తనాన్ని అంట గట్టాడని రైతుల ఆరోపిస్తున్నారు. పంట వారం రోజుల లో చేతికి వచ్చే టైంలో తీర తాలుకంకులతో ఉండటం చూసి చివరకి ఎకరానికి 15 బస్తాలు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిచివరికి తాము ఈ నకిలీ విత్తనం వల్ల మోసపోయామని గుర్తించి, డీలర్నీ నిలదీయగా నిరక్ష ్యంగా సమాధానం చెప్పేవాడని, అనంతరం వ్యవ సాయ శాఖ అధికారులు దృష్టికి కూడా తీసుకెళ్లామని, చేసేదిలేక శుక్రవారం సత్తుపల్లి లోని విత్తనాలు కొను గోలు చేసిన డీలర్ అయిన వెంకటరమణ సీడ్ షాప్ వద్ద రైతులు తాలు వరి కంకులు చేతబట్టి వినూత్న రీతిలో ధర్నాకు దిగటం జరిగిందని మందపాటి ము త్తారెడ్డి, మోరంపూడి ప్రసాద్, నాగిరెడ్డి, దేవదాస్, శ్రీనివాస్ తదితర రైతులు




విత్తన షాప్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

వాపోయారు. డీలరు అధిక దిగుబడులు వస్తాయని మో సపు మాటలు చెప్పి అంటగట్టిన ఈ విత్త నం వల్లతమకు జరిగిన లక్షలాది రూపా యలనష్టాన్ని ఉన్నతాధికారులు విచారణ జరిపి సీడ్ కంపెనీపై, విత్తన డీలర్ల పై తగిన చర్యలు తీసుకోవాలని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ ఐపీఎస్ కు రైతులు లిఖితపూర్వకంగా తమకు జరిగిన నష్టాన్ని వినతి పత్రం ద్వారా అందించారు.

**ఈ విత్తనం, నకిలీయా కాదా అనే విషయం గురించి శాస్త్రవేత్తలు దృష్టికి పంపించాం : ఏడిఏ**

మండలంలోని పైన తెలిపిన గ్రామాలకు చెందిన రైతులు ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా) రకం విత్తనాలు తీసుకొని సాగు చేసి నష్టం జరిగిందని తమ దృష్టికి తీసుకురావడంతో వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు ఆయా ప్రదేశంలోని వరి పంటను పరిశీలించామని ఈ విత్తనం, నకిలీయా కాదా అనే విషయం గురించి శాస్త్రవేత్తలు దృష్టికి పంపించామని సోమవారం వచ్చి వారు పూర్తిగా వరి పంటలను పరిశీలిస్తారని ఏడీఏ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రభాతవార్తకు చెప్పారు.

**ఇలా ఎందుకు అయిందో తెలియట్లేదు : విత్తన డీలర్....**

సత్తుపల్లి మండలంలోని గౌరు గూడెం, రేజర్ల, సిద్ధారం, భీమవరం గ్రామాలకు చెందిన రైతులకు 1650 బ్యాగులు, ఒక్కో బ్యాగు 20 కేజీల ది 1300 రూపాయలు చొప్పున రైతులకు విక్రయించటం జరిగిందని సత్తుపల్లి శ్రీరామ సీడ్స్ డీలర్ కడవకొల్లు ప్రసాదు చెప్పారు. గతంలో ఈ విత్తనం ఎకరానికి 40 బస్తాలు చొప్పున దిగుబడి వచ్చిందని ఈ సంవత్సరం ఇలా ఎందుకు అయిందో తెలియట్లేదని తాము కూడా ఈ విత్తనం తయారుచేసిన కంపెనీ కర్నూలు వారికి తెలియజేయడం జరిగిందని డీలర్ చెప్పాడు.

# మత సామరస్యాలకు ప్రతీక రంజాన్

### రంజాన్ అంటే పండుగ కాదు దానగుణం, సోదర భావాన్ని కలిగించే పవిత్ర యజ్ఞం

### నేడే రంజాన్ పర్వదినం (పండుగ)

**ప్రభాతవార్త కల్చరల్ మార్చి 20**

రంజాన్ నెల మొదటి రోజు నుండి కఠినమైన ఉపవాసాలతో పిల్లలు పెద్దలు కఠిన నియమాలు పాటిస్తూ ముగింపు పలికే పండగే ఈద్ ఉల్ ఫితర్ అని నెలవంక కనిపించడంతో ఉపవాసం ముగింపు రోజున ఈ పండుగను ప్రపంచం మొత్తం ముస్లిం సోదరులు వేడుకగా, పండగ చేసుకుంటారు. ఖమ్మం నగరంలో ప్రముఖంగా గొల్లగూడెం, గాంధీ చౌక్ ఈద్గాలలో సుమారు 10 వేల మంది ప్రార్థనలు చేస్తారు. ఈద్గాలో నమాజ్ చేయడానికి వీలుకాని వారు వారి వారి దగ్గరలోని మసీదులలో ప్రార్థనలు చేస్తారు.

1) ఆకలి విలువ తెలుసుకోవడం.మనకు ప్రతిరోజు తినటానికి ఆహారం, నీరు దొరుకుతున్నాయి కానీ ఈ



లోకంలో ఎంతో మంది పేదవారు రోజుకు తినటానికి ఒక పూట భోజనం కూడా లేక అలమటిస్తూ ఉంటారు. మన ఉపవాసం ఉన్నప్పుడే వారికి కలిగే ఆకలి, దాహం బాధ ఏమిటో అర్థం అవుతుంది అప్పుడే వారి పట్ల మనకు జాలి, సహాయం చేయాలనే గుణం మన అందరిలో పెరుగుతుంది.

2) దైవచింతన మరియు క్రమశిక్షణ .ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం భూమి పైకి అవతరించిందని అందుకే ఈ మాసంలో ముస్లింలు తరావి, నమాజులు చేస్తూ దేవుని స్మరిస్తూ గడుపుతుంటారు. ఇది కేవలం ఆహారం మానివేయటం కాదు చెడు మాటలు, చెడు పనులు చేయకుండా మనసును అదుపులో ఉంచుకునే ఒక క్రమశిక్షణ.

3) ఫిత్ర – దానరంజాన్ మాసం చివరలో పండుగ జరుపుకోవడానికి ముందు ప్రతి ముస్లిం ఫిత్ర దానం రూపంలో పేదలకు ఇవ్వాలి. దీని వలన పేదవాడి ఇంటిలో కూడా పండుగ సంతోషాలు వెల్లివిరుస్తాయి. ఆ రోజున సమాజంలో ఎవ్వరు ఆకలితో ఉండకూడదు అన్నదే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. పండుగ రోజున (ఈద్ ఉల్ ఫితర్). నెల రోజులు కఠిన ఉపవాసాలు దీక్ష ముగించాక ఆకాశములో నెలవంక కనిపించగానే పండగ సంబరాలు మొదలవుతాయి.ప్రార్థన : అందరూ ఈద్గాలో కలిసి సామూహికంగా నమాజు చేస్తారు.



ఆలింగనం : ఒకరినొకరు కౌగిలించుకొని ఈద్ ముబారక్ చెప్పుకుంటారు. ఇది అందరూ సమానమేనని సందేశాన్ని ఇస్తుంది.విందు : తీపి పదార్థమైన షేర్ కుర్మాను అందరికీ పంచి పెడతారు. ముగింపు : రంజాన్ పండగ అంటే కేవలం ఉపవాసం విందు మాత్రమే కాదు అది సహనం, త్యాగం, దానగుణం మరియు సోదర భావాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పవిత్ర (మాసం) పండుగ దినం.